17 వ వసంతంలోకి
సూర్య
వైయస్సార్ కడప జిల్లా | అన్నమయ్య జిల్లా
బుధవారం 7 ఫిబ్రవరి 2024 : పేజీలు 12

# మోడీ వ్యాఖ్యలు గర్హనీయం

**- నవరత్నాలు కాదు..నవమోసాలు**

**- తెలుగు మాధ్యమం రద్దు చారిత్రక తప్పిదం**

**- డాక్టర్ నర్రెడ్డి తులసిరెడ్డి**



**వేంపల్లె మేజర్ న్యూస్:** భారత మాజీ ప్రధానులు నెహ్రూ, ఇందిరమ్మ లపై పార్లమెంటు సాక్షిగా ప్రధాని మోడీ విమర్శించడం గర్హనీయమని కాంగ్రెస్ మీడియా ఛైర్మన్ డాక్టర్ నర్రెడ్డి తులసిరెడ్డి అన్నారు. మంగళవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ పండిట్ నెహ్రూ స్వాతంత్ర్య సమరయోధుడు, సంపన్న కుటుంబంలో పుట్టికూడా దేశంకోసం 9ఏళ్ల పాటు దుర్భర జైలుజీవితాన్ని గడిపిన దేశభక్తుడన్నారు. పంచవర్ష ప్రణాళిక ప్రాణదాత, ప్రాజెక్టులు, పరిశ్రమలు ఆధునిక దేవాలయాలని అభివర్ణించిన దార్శనికుడన్నారు. మిగతా 2లో

## షర్మిలపై అనుచిత పోస్టులు పెట్టినవారిపై చర్యలు తీసుకోవాలి




## స్మగ్లర్లకు అసెంబ్లీ టిక్కెట్లు ఇచ్చే జగన్ ప్రభుత్వంలో పోలీసులకూ భద్రత లేదు




## సచివాలయ సిబ్బంది సమయపాలన పాటిచాలి : ఎంపీడీవో




## కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తేనే అన్నివర్గాలకు న్యాయం

**- మదనపల్లి నియోజకవర్గం నాయకులు ఎస్.రెడ్డి సాహెబ్**

**మదనపల్లె,మేజర్ న్యూస్ :** కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తేనే అన్నివర్గాలకు న్యాయం జరుగుతుందని మదనపల్లి నియోజకవర్గం నాయకులు ఎస్.రెడ్డి సాహెబ్ పేర్కొన్నారు.మంగళవారం స్థానిక కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో కాంగ్రెస్ పార్టీలోకి నీరుగట్టువారిపల్లి మహిళలు సచ్చందంగా వచ్చి చేరారు.ఈ సందర్భంగా మహిళలకు కండువాలు కప్పి సాదరంగా కాంగ్రెస్ పార్టీలోకి ఎస్.రెడ్డీ సాహెబ్ ఆహ్వానించారు.కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు అనుసరిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలు,పేదల మిగతా 2లో





# వేరుశనగకు గిట్టుబాటు ధరలేక అన్నదాత నిరాశ..!

**- కాస్త దిగుబడి పెరిగిన ఫలితం శూన్యం**

**- బోరు బావుల్లో నీరు లేక రైతుల అవస్థలు**

**దువ్వూరు,మేజర్ న్యూస్:** మండల పరిధిలోని వివిధ గ్రామాలలో రైతులు వేరుశనగ పంటను సాగు చేశారు. అయితే దిగుబడులు కొద్దిగా పెరిగినా, గిట్టుబాటు ధరలు లేక రైతులు ఆందోళన చెందుతున్నారు.అయితే పెట్టుబడులు పెరగడంతో సాగు ఖర్చులు కూడా రావడం లేదని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. మండల పరిధిలోని గుడిపాడు, భీమునిపాడు, చింతకుంట, రామాపురం, గొల్లపల్లె, చల్లబసాయపల్లె, చిన్న సింగన పల్లె, పెద్దసింగనపల్లె, మదిరె పల్లె, బాలాయపల్లె, నీలాపురం, దాసరిపల్లె, రామ్‌సాయినగర్, దువ్వూరు, చిన్నబాకారపేట, కానగూడూరుతదితర గ్రామాలల్లో సుమారు 2000 ఎకరాల్లో రైతులు వేరుశనగ పంట సాగుచేశారు. అయితే ఈ సంవత్సరం వేరు శనగ పంట దిగుబడి కొద్దిగా పెరిగిందని రైతులు తెలిపారు. పంట పెట్టుబడులు 60 నుంచి 70 వేల రూపాయల వరకు ఖర్చులు అయ్యాయని రైతులు తెలియజేస్తున్నారు. అయితే దిగుబడి ఈసంవత్సరం కొద్దిగా పెరిగింది. వేరుశనగ పంటగత సంవత్సరం తగ్గింది. కాబట్టి ఈసంవత్సరం రైతులు వేరుశనగ పంటపై రైతులు అసలు పెట్టుకున్నారు. ప్రస్తుతం మార్కెట్ లో రేటు 40 కిలోలు బస్తా ధర 18 వందల నుంచి 2200 రూపాయలు వరకు ఉంది. ప్రస్తుతం వేరుశనగ పంటను నూర్పిళ్ళు మొదలు పెట్టారు. ఏదేమైన వేరుశనగ పంటపై రైతులు పెట్టుకున్న, పంట దిగుబడికొద్దిగా పెరిగిన గిట్టుబాటు ధరలేకపోవడంతో రైతులందరూ మిగతా 2లో



## టిడిపి తరుపున వరద కుటుంబీకులు పోటీ చేస్తే వైసీపీ 70 ఓట్ల మెజారిటీ ఖాయం

**- కడప టిడిపి పార్లమెంటరీ అధ్యక్షుడు మల్లెల లింగారెడ్డి**



**ప్రొద్దుటూరు, మేజర్ న్యూస్:** వరద కుటుం బీకులు పోటీచేస్తే వైసీపీ 70 ఓట్ల మెజారిటీ ఖాయమని కడప పార్లమెంటరీ టిడిపి అధ్యక్షుడు, మాజీ ఎమ్మెల్యే మల్లెల లింగారెడ్డి తెలిపారు. మంగళవారం స్థానిక వైఎంఆర్ కాలనీలోని ఆయన నివాసంలో విలేఖరుల సమావేశంలో మాట్లాడుతూ వరదరాజులరెడ్డి కుటుంబీకులకు టీడీపీ అధిష్టానం టికెట్ కేటాయిస్తే తాము రాజకీయ సన్యాసం తీసుకేవాల్సుందేనని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇన్నాళ్లు పార్టీ కోసం కష్టపడ్డ నాయకులు కార్యకర్తలు పరిస్థితి ఏమిటని ప్రశ్నించారు. గతంలో వరదపై తాను 30 వేల ఓట్ల మెజారిటీతో గెలిచానని, అలాగే గతంలో 2 సార్లు కాంగ్రెస్ ఒకమారు వైసీపీ టికెట్ తనకు ఇస్తామన్నా తాను టీడీపీనే నమ్ముకొని ఉన్నానని అన్నారు. 2014లో వరదకు కేటాయించిన అధికారపార్టీ ఇంచార్జి పదవిని దుర్వినియోగం చేశారన్నారు. టిడిపి ఎమ్మెల్యే టికెట్‌పై అనవసర ప్రచారాలు తగదన్నారు. టీడీపీ అభ్యర్థి మాజీ ఎమ్మెల్యే నంద్యాల వరదరాజులరెడ్డి కుమారుడు కొండా రెడ్డి అని పలు సామాజిక మాధ్యమాల్లో ప్రచారాలు చేశారని, మిగతా 2లో

## ఒక్క మాత్రతో నులి పురుగులను నులిమేద్దాం

**-జిల్లా కలెక్టర్ వి.విజయ్ రామరాజు**

**-ఫిబ్రవరి 9న జాతీయ నులిపురుగుల నిర్మూలన కార్యక్రమంపై గోడపత్రాల ఆవిష్కరణ**

**కడప బ్యూరో మేజర్ న్యూస్:** నులిపురుగులను నులిమేస్తేనే.. పిల్లలను ఆరోగ్యవంతమైన భావిభారత పౌరులుగా తీర్చగలమని జిల్లా కలెక్టర్ వి.విజయ్ రామరాజు పేర్కొన్నారు. మంగళవారం కలెక్టరేట్ లోని విసి హాల్ లో "ఈనెల 9న నిర్వహించే జాతీయ నులి పురుగుల నిర్మూలన కార్యక్రమం" పై నగర కమీషనర్ ప్రవీణ్ చంద్, డిఎంహెచ్ఓ డా. నాగరాజు లతో కలిసి జిల్లా వైద్య ఆరోగ్యశాఖ, అనుబంధ శాఖల అధికారులతో జిల్లా కలెక్టర్ వి.విజయ్ రామరాజు జిల్లా టాస్క్ ఫోర్స్ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ.. జిల్లాలో ఈ నెల 9వ తేదీన జాతీయ నులిపురుగుల నిర్మూలన కార్యక్రమం చేపట్టడం జరుగుతోందన్నారు. అందులో భాగంగా నులిపురుగులను మిగతా 2లో



# షర్మిలపై అనుచిత పోస్టులు పెట్టినవారిపై చర్యలు తీసుకోవాలి

**- చెల్లిపై సీఎం జగన్‌కు ఎందుకు అంత అక్కసు**

**- కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి లీలా శ్రీనివాస్**




**మదనపల్లె,మేజర్ న్యూస్ :** సోషల్ మీడియా వేదికగా ఏపిసిసి అధ్యక్షురాలు వై.ఎస్.షర్మిల రెడ్డిపై ట్రోలింగ్ చేస్తున్న వ్యక్తిపై కేసు నమోదు చేసి అరెస్ట్ చేయాలని కాంగ్రెస్ పార్టీ ఎపి ప్రధాన కార్యదర్శి లీలా శ్రీనివాస్ డిమాండ్ చేశారు.సోమవారం స్థానిక ప్రెస్ క్లబ్ నందు ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆమె మాట్లాడుతూ దీనిపై ముఖ్య మంత్రి జగన్ రెడ్డి వెంటనే స్పందించాలని లేని పక్షంలో రాష్ట్ర వ్యాప్తంగా పోలీస్ స్టేషన్లలో లో కేసులు నమోదు చేస్తామని హెచ్చరించారు.మహిళా సమాజన్ని కించపరిచే విధంగా కన్న తల్లిపై,సొంత చెల్లిపై ట్రోలింగ్ చేస్తున్నా ముఖ్యమంత్రి స్పందించపోవడంపై ఆమె మండిపడ్డారు.తల్లీచెల్లికి న్యాయం చేయలేని జగన్ రెడ్డి రాష్ట్రానికి ఏవిధంగా న్యాయం చేస్తారని ప్రశ్నించారు.అంతే కాకుండా షర్మిల రెడ్డిని,ఆమె తల్లిని దూషించేవిధంగా అధికార పార్టీ చేస్తున్న దుష్ప్రచారాన్ని ఖండించారు.అధికార పార్టీ నాయకులపై పోస్టులుపెడితే వెంటనేస్పందించే పోలీస్ అధికారులు, ఇప్పుడు ఏమయ్యారని ఆగ్రహం వ్యక్తం చేశారు.ఇప్పటికైనా అధికార పార్టీ నాయకులు హుందాగా వ్యవహరించాలని ఆమె హితవు పలికారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ ఓబీసీ రాష్ట్ర అధికార ప్రతినిధి వేల్పుల శ్రీధర్,నాయకులు సింగం రామకృష్ణా రెడ్డి,రాష్ట్ర మహిళా కార్యదర్శి శ్రీదేవి,సైదా,దారా పారేసి,పవన్ కుమార్,వినీత్,మంగానాయక్ లు పాల్గొన్నారు.

# ప్రతి మనిషికి పదో తరగతి నే జీవితానికి కీలక మెట్టు



**యర్రగుంట్ల మేజర్ న్యూస్:** పదో తరగతి తర్వాత వేసే ప్రతి అడుగు జీవితంలో కీలక మెట్టు అని వివేకానంద ఫౌండేషన్ సంస్థ వ్యవస్థాపకులు రామకృష్ణారెడ్డి పేర్కొన్నారు. మంగళవారం మండల పరిధిలోని పోట్లదుర్తి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల నందు పదవ తరగతి చదువుతున్న విద్యార్థులకు కెరీర్ గైడెన్స్ పై అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా రామకృష్ణారెడ్డి మాట్లాడుతూ ప్రతి విద్యార్థి లక్ష్యాన్ని నిర్దేశించుకుని జీవితంలో మంచి స్థాయిలో స్థిరపడాలన్నారు. దీనికోసం విద్యార్థి స్థాయి నుంచి పక్కా ప్రణాళికలతో ముందుకు వెళ్లాలన్నారు. విద్యా ప్రయాణంలో ఏమాత్రం తడబడిన అది భవిష్యత్తుకు భంగం కలిగిస్తుందన్నారు. పదో తరగతి తరువాత ఎలాంటి కోర్సులో చేరాలి, ఎలాంటి ప్రవేశ పరీక్షలు, ఎలాంటి ఉద్యోగ అవకాశాలు ఉంటాయనే విషయాలను అవగాహన కలిగించేందుకు తాము అందించే కెరీర్ గైడెన్స్ పుస్తకం దోహదపడుతున్నారు. విద్యార్థులు తమ ఆసక్తితో పాటు తమ సామర్థ్యాన్ని గుర్తురెగి తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు మార్గనిర్దేశనంలో కోర్సులు ఎంచుకుంటే వారి భవిష్యత్తు బంగారు బాట అవుతుందన్నారు. అనంతరం పాఠశాలలో పదో తరగతి చదువుతున్న 150 మంది విద్యార్థులకు కెరీర్ గైడెన్స్ పుస్తకాలను ఉచితంగా పంపిణీ చేశారు. కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు పద్మనాభ రాజు, ఉపాధ్యాయులు మురళీ కృష్ణ, కరుణాకర్, సంస్థ ప్రతినిధి కె. వెంకట సురేష్ పాల్గొన్నారు.

# నర్సరీ నిర్వహణకు అనుమతులు తప్పనిసరి



**చిన్నమండెం మేజర్ న్యూస్:** కూరగాయలు, పూలు, పండ్లు నర్సరీలు నిర్వహించే యజమానులు ఉద్యాన శాఖ ద్వారా తప్పనిసరిగా లైసెన్సులు పొందాలని మండల బాధ్య ఉద్యాన అధికారి జి.సురేష్ బాబు తెలిపారు. మంగళవారం నాడు మండలంలోని దేవగుడిపల్లి గ్రామం నందు నిర్వహిస్తున్న కూరగాయల నర్సరీలను తనిఖీ చేశారు. ఈ సందర్భంగా నర్సరీ యాక్ట్ ప్రకారం లైసెన్సులు లేకుండా నర్సరీలు నిర్వహిస్తున్న నర్సరీ యజమానులకు నోటీసులు జారీ చేసారు . వీరు ప్రభుత్వ నిబంధనల ప్రకారం ఫారంతో పాటు రూ.వెయ్యి రూపాయలు చలనా చెల్లించి , భూమి పాస్ పుస్తకం, నర్సరీ లేఅవుట్, భూమి లీజు తీసుకున్నట్లయితే లీజు నకలు, మట్టి, నీటి నమూనా రిపోర్ట్ లతో ఉద్యాన అధికారికి దరఖాస్తు చేసుకోని అనుమతులు పొందాలని తెలిపారు. ఇకపై లైసెన్సులు లేకుండా నర్సరీలు నిర్వహిస్తే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. అలాగే విత్తన కొనుగోలు రిజిస్టరు, నారు అమ్మకపు రిజిస్టర్ , చేపట్టబడిన సస్యరక్షణ వివరాల రిజిస్టరు తప్పనిసరిగా నిర్వహించవలసిందిగా తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఎం.పీ.ఈ.ఓ కుమారి పాల్గొన్నారు.

# పోలీంగ్ కేంద్రాలనులను పరిశీలించిన తహశీల్దార్, ఎంపీడీవో

**దువ్వూరు,మేజర్ న్యూస్:** దువ్వూరు మండలకేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఉన్న పోలింగ్ కేంద్రం, తెలుగు గంగా బంగ్లాలో పోలింగ్ కేంద్రం ను పరిశీలించిన తహసీల్దార్ ఉమా రాణి, ఎంపీడీవో ఎస్. సుగుణశ్రీ. మంగళవారం పోలింగ్ కేంద్రాలను తనిఖీ చేసిన అనంతరం ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రానున్న సార్వత్రిక ఎన్నికలు జరుగనున్న పోలీంగ్ కేంద్రాల వద్ద త్వరితగతిన వసతులు కల్పించాలని రెవెన్యూ అధికారులను ఆదేశించారు. జిల్లా కలెక్టర్



ఆదేశాల మేరకు మండలంలో ప్రతి పోలింగ్ కేంద్రం వద్ద అన్ని వసతులు సమకూర్చాలని వారు ఈ సందర్భంగా అధికారులు సూచించారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ తహసీల్దార్ ఆలీఖాన్, ఆర్ ఐ జాన్సన్, వీఆర్వో ఇరగంరెడ్డి రమణారెడ్డి, రెవెన్యూ సిబ్బంది పాల్గొన్నారు.

# కుష్టు వ్యాధిపై అవగాహన పెంచాలి

## -జాయింట్ కలెక్టర్ జి.గణేష్ కుమార్



**కడప బ్యూరో మేజర్ న్యూస్ :** జాతీయ కుష్టు వ్యాధి నిర్మూలన కార్యక్రమం క్రింద జిల్లాలో జనవరి 30 నుండి ఫిబ్రవరి 13 వరకు నిర్వహిస్తున్న స్పర్శ కుష్టు వ్యాధి అవగాహన కార్యక్రమాన్ని బాధ్యతగా చేపట్టాలని జిల్లా జాయింట్ కలెక్టర్ జి.గణేష్ కుమార్ అధికారులను ఆదేశించారు. మంగళవారం కలెక్టరేట్ లోని తన ఛాంబర్ లో జిల్లా వైద్య శాఖ ఆధ్వర్యంలో.. స్పర్శ కుష్టువ్యాధి అవగాహన కార్యక్రమంలో భాగంగా జిల్లా సమన్వయ కమిటీ సమావేశం జేసీ జి.గణేష్ కుమార్ అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా జెసి మాట్లాడుతూ.. కుష్టు వ్యాధి గుర్తింపు కొరకు ఇంటింటి సర్వే కార్యక్రమం జిల్లాలో జనబరి 30 నుండి ఫిబ్రవరి 13 వరకు వైద్య శాఖ ఏఎన్ఎంలు, ఆశా వర్కర్లు గృహ సందర్శన చేసి కుష్టు వ్యాధి లక్షణాలపై స్వీయ పరీక్ష చేసుకునేలా ప్రజలకు అవగాహన కల్పించి, స్క్రీనింగ్ నిర్వహణ చేపట్టేందుకు జిల్లా సమన్వయ కమిటీ సభ్యులైన సంబందిత శాఖల అధికారులు ప్రణాళిక బద్ధంగా చర్యలు చేపట్టాలన్నారు. అన్ని గ్రామీణ, పట్టణ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల పరిధిలో ప్రజలకు కుష్టి వ్యాధి పట్ల అవగాహన కల్పించి, వ్యాధి నిర్ధారణ అయిన వారికి బహుళ ఔషధ చికిత్స అందజేయడం జరుగుతుందన్నారు. ఈ అవగాహన కార్యక్రమంలో వైద్య ఆరోగ్య శాఖ, పంచాయతీ శాఖ, మున్సిపల్ శాఖ, మెప్మా, డీఆర్డీఏ, విద్యా, సంక్షేమ శాఖల అధికారులు ప్రత్యేక చొరవ చూపాలన్నారు. కుష్ఠ వ్యాధి ప్రజల్ని భయపెట్టే అంటువ్యాధి కాదని.. కొన్ని లక్షణాలను గుర్తించిన మేరకు ఈ వ్యాధి నిర్ధారణ చేయవచ్చన్నారు. శరీరంపై స్పర్శ లేని మచ్చలు, రాగి రంగు మచ్చలు పొడలు, లావుగా మారిన నొప్పితో కూడిన నరములు, కాళ్లు లేదా చేతుల కండరాలలో బలహీనత, చేతులు పాదాలు నరములలో తిమ్మిర్లు అనిపించడం, నొప్పిగా అనిపించని పుండ్లు చేతులలో పాదాలలో ఉండడం, కళ్ళు పూర్తిగా మూసుకోలేకపోవడం, చెవి తమ్మెలు మందంగా మారడం, చర్మంపై చెవి తమ్మెళపై బుడిపెలు ఉండడం లాంటి లక్షణాలు ఏమైనా ఉంటే వెంటనే పరీక్ష చేయించుకోవాలని, ఈ పరీక్షల నిర్వహణ అన్ని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల్లో పట్టణ ఆరోగ్య కేంద్రాలలో ఉచితంగా మందులు అందజేయడం జరుగుతోందన్నారు. కుష్టు వ్యాధిగ్రస్తులకు కావలసింది వైద్యం ఒకటే కాదనీ, మనోధైర్యం కూడా కావాలన్నారు. ఈ వ్యాధిని ప్రారంభ దశలో గుర్తిస్తే అంగవైకల్యాన్ని నివారించవచ్చుని, గృహ సందర్శన కార్యక్రమంలో సంబంధిత వైద్య అధికారులు నిబద్ధతతో పనిచేసి కుష్ఠ వ్యాధి రహిత జిల్లాగా వైఎస్ఆర్ జిల్లాను మార్చుటకు అందరూ కలిసి కట్టుగా కృషి చేయాలని కోరారు. ఈ సందర్భంగా... కుష్ఠ వ్యాధిపై ప్రజల్లో అవగాహనను పెంచే గోడ పత్రాలను కమిటీ సభ్యులతో కలిసి జేసీ ఆవిష్కరించారు. డిప్యూటీ డిఎంహెచ్ఓ డా. ఉమామహేశ్వర కుమార్, అదనపు డిఎంహెచ్ఓ, డీఎల్ఏటిఓ డా. ఎస్.రవిబాబు, కమిటీ సభ్యులు జెడ్పి సీఈవో సుధాకర్ రెడ్డి, మెప్మా పీడి సురేష్ రెడ్డి, ఐసీడీఎస్ పీడి శ్రీలక్ష్మి, డీఈవో రాఘవరెడ్డి, పీఆర్ ఎడి పి.వేణుగోపాల్ రెడ్డి, రిమ్స్ డా.సురేశ్వర్ రెడ్డి, ఎపిడెమియాలజిస్ట్ ఖాజా మోహిద్దీన్, ఆర్.బి.ఎస్.కె. కో ఆర్డినేటర్ డా. రమేష్, సిపిఎంఓ కో ఆర్డినేటర్ డా. శశిభూషణ్ రెడ్డి, డెమో భారతి, ఎం.హెచ్.ఓ. డా. చంద్రశేఖర్ పాల్గొన్నారు.

---

# అన్నదాత నిరాశ..!

**(మొదటి పేజీ తరువాయి)**దిగులు చెందుతున్నారు.వేరుశనగ కాయలు 40 కె.జిలు 3వేల రూపాయలు ధర ఉంటే రైతులకు కొద్దిగా ఆదాయం ఉంటుంది అని అంటున్నారు. గత నెల రోజుల నుంచి మండలంలో చాలా చోట్ల బోరు బావుల్లో నీరు నిలిచిపోవడంతో కొందరు రైతులు పంటను దక్కించుకునేందుకు కిలోమీటర్ నుంచి బోరుబావుల ద్వారా పైపులు పరచుకొని నీరును పంటకు పారకట్టుకున్నారు. ఏది ఏమైనా రైతన్న పరిస్థితి బాగాలేదని రైతులు తెలుపుతున్నారు.

---

# ముళ్ల కంపలుకు నిలయం విద్యాశాఖ కార్యాలయం పరిసరాలు

**చిట్వేలి మేజర్ న్యూస్:** అన్నమయ్య జిల్లా చిట్వేలి మండలం మండల విద్యాశాఖ అధికారి కార్యాలయ చుట్టూ పరిసరాలు దట్టమైన ముళ్ళ కంపల చెట్లు ఆఫీస్ పై భాగంపై వస్తున్నప్పటికీ కార్యాలయ అధికారులు కనీసం తమ ఆఫీస్ పై వస్తున్నటువంటి వాటి తొలగించాలని ఆలోచన లేకపోవడం బాధాకరమని ప్రజల చర్చించుకుంటున్నారు గ్రామస్థాయి కార్యాలయాలకు ఆదర్శంగా ఉండవలసిన మండల కార్యాలయాలు చుట్టూ ముళ్ల కంపలు పిచ్చి మొక్కలతో నిలయంగా కనబడుతూ ఉండడంతో వాటిపైన తక్షణమే చర్య తీసుకోవాలని పూర్తిగా వాటిని తొలగించి పరిసరాలు పరిశుభ్రంగా ఉంచుకోవాలని ప్రజలు డిమాండ్ చేస్తున్నారు అలాగే



సాక్షాత్తు మండల మెజిస్ట్రేట్ తాసిల్దార్ కార్యాలయ పరిసరాలు కూడా అపరిశుభ్రతకు నిలయంగా ఉన్నాయి తక్షణమే సంబంధిత అధికారులు స్పందించి ఆయా కార్యాలయాల చుట్టూ పరిసరాలు పరిశుభ్రంగా ఉంచుకునే దానికి ప్రయత్నం చేయాలని ప్రజలు డిమాండ్ చేస్తున్నారు.

# మోడీ వ్యాఖ్యలు గర్హనీయం

**(మొదటి పేజీ తరువాయి)**అలాగే ఇందిరమ్మ గొప్ప పరిపాలనాదక్షురాలని, గరీబి హటావో, 20 సూత్రాల కార్యక్రమం, హరితవిప్లవం, బ్యాంకుల జాతీయకరణ, బంగ్లాదేశ్ విమోచన ఇందిరమ్మ పరిపాలనదక్షతకు నిదర్శనాలన్నారు. ఆంజనేయుని ముందు పిల్లకోతులు కుప్పిగంతులు వేసినట్లుంది బిజెపి నాయకుల వైఖరిని తప్పుపట్టారు.

**- నవరత్నాలు కాదు..నవమోసాలు**

జగన్ పాలనలో నవరత్నాలు.. నవమోసాలుగా తయారైనట్లు తులసిరెడ్డి ధ్వజమెత్తారు. కొన్ని నకిలీరత్నాలు, కొన్ని గులకరాళ్లు, కొన్ని రంగురాళ్లు, కొన్ని గుండ్రాళ్లుగా మారాయని ఎద్దేవాచేశారు. పాఠశాల విద్యలో తెలుగు మాధ్యమాన్ని రద్దుచేయడం చారిత్రక తప్పిదమన్నారు. 3,4,5 తరగతులను ఎలిమెంటరీ విద్య నుండి విడగొట్టి హైస్కూల్ విద్యలో కలపడం పిచ్చితుగ్లక్ చర్య అన్నారు. అలాగే జీఓ 77 జారీచేసి పీజీ విద్యార్థులకు విద్యాదీవేన, వసతిదీవెన రద్దు కారణంగా ఉన్నత విద్యకు దూరమయ్యారన్నారు. నవరత్నాలతో సమగ్రాభివృద్ధి సాధించామని, విద్య-వైద్య రంగాల్లో విప్లవాత్మక సంస్కరణలు తెచ్చామని, మహిళా సంక్షేమానికి పెద్దపీట వేశామని గవర్నర్ ప్రసంగం ద్వారా వైకాపా ప్రభుత్వం చెప్పించడం గర్హనీయమన్నారు.

# అన్నివర్గాలకు న్యాయం

**(మొదటి పేజీ తరువాయి)**జీవితాలను నడ్డి విరిచే విధంగా ఉన్నాయన్నారు.ఈ ప్రభుత్వాలు అవలంభిస్తున్న విసిగి వేశారిన ప్రజలం దర్యా కాంగ్రెస్ వైపు మొగ్గు చూస్తున్నారని పేర్కొన్నారు.తల్లి,చెల్లి అనే సంబంధాలను కూడా విస్మరించి మహిళా లోకినికి అవమానపరిచేలా ట్రోలింగ్ చేయడాన్ని ఆయన తీవ్రంగా ఖండించారు.ట్రోలింగ్ చేస్తున్న వారిపై జగన్ రెడ్డి వెంటనే స్పందించి చర్యలు తీసుకోవడంతో పాటు కేసు నమోదు చేసి అరెస్ట్ చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు సురేంద్ర రెడ్డి,పట్టణ మహిళా అధ్యక్షురాలు వై.ఈశ్వరమ్మ,మహమ్మద్ రఫీ,మహమ్మద్ అలీ,అమీర్ జాన్,ఎస్సి సెల్ జిల్లా ఉపాధ్యక్షులు ఈ.రవీంద్రలు పాల్గొన్నారు.

# నులి పురుగులను నులిమేద్దాం

**(మొదటి పేజీ తరువాయి)** నివారించేందుకు ఆల్బెండజోల్ మాత్రలను అన్ని పాఠశాలలు, జూ.కళాశాలలలో.. విద్యార్థులకు పంపిణీ చేయనున్నారు. అనంతరం నులిపురుగుల నిర్మూలన కార్యక్రమంపై.. రాష్ట్ర వైద్య ఆరోగ్య, కుటుంబ సంక్షేమ శాఖ వారు ప్రచురించిన గోడ పత్రాలను జిల్లా కలెక్టర్ ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో జెడ్పి సీఈవో సుధాకర్ రెడ్డి, జిల్లా విద్యశాఖదికారి రాఘవరెడ్డి, ఐసీడీఎస్ ప్రాజెక్ట్ డైరెక్టర్ శ్రీలక్ష్మి, ఎస్సి కార్పోరేషన్ ఈడి డా.వెంకట సుబ్బయ్య, ఎస్ఎస్ఏ పివో డా. ప్రభాకర్ రెడ్డి, సాంఘిక సంక్షేమశాఖ డీడీ సరస్వతి, డిఆర్డీఏ, మెప్మా పిడీలు ఆనంద్ నాయక్, సురేష్ కుమార్, జిల్లా మైనారిటీ వెల్ఫేర్ ఆఫీసర్, రిమ్స్ మెడికల్ సూపరింటెండెంట్ డా.రమాదేవి, డిసిహెచ్ఎస్ డా.హిమదేవి, అదనపు డిఎంహెచ్ఓ డా. ఉమామహేశ్ కుమార్, డీఐఓ డా. రమేష్, ఆర్బీ ఎస్ పివో, డిపిఎంవో డా. శశిభూషన్ రెడ్డి, మీడియా ఎక్సటెన్షన్ అధికారి డా. భారతి, ఆర్బిఎస్కె ప్రోగ్రాం మేనేజర్ నవీన్ కుమార్, ఆర్బిఎస్కె డిపివో వెంకట రమణ, మున్సిపల్ కమిషనర్లు తదితరులు పాల్గొన్నారు.

# పాఠశాల వార్షిక తనిఖీ చేసిన ఎంఈఓ



**ములకలచెరువు, మేజర్ న్యూస్:** ములకలచెరువు మండలంలోని బలకవారిపల్లి ప్రాథమిక పాఠశాలలో మంగళవారం మండల విద్యాశాఖధికారి ఎన్. వెంకటరమణ పాఠశాల వార్షిక తనిఖీ నిర్వహించారు. విద్యార్థుల అభ్యసన స్థాయి, వ్రాత నైపుణ్యం, గణితంలోని నాలుగు చతుర్విధ ప్రక్రియలలో ఎలా వున్నారో ఉపాధ్యాయుల బోధన విధానం పరిశీలించి తగిన సూచనలు, సలహాలు అనంతరం రికార్డులను పరిశీలించి,ప్రతి రోజు సాయంత్రం ఒక అరగంట అదనంగా పని చేసి పిల్లల హోమ్ వర్క్, చదవడం వ్రాయడం, గణిత చతుర్విధ ప్రక్రియలలో వెనుకబడిన వారికి తగిన సలహాలు యివ్వాలని ఉపాధ్యాయులకు తెలియజేశారు. అనంతరం విద్యార్థులకు అందించే మధ్యాహ్నాభోజనం పరిశీలించి, ఎంఈఓ విద్యార్థులతో కలిసి భోజనం తిని సంతృప్తి వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో ఎంఈఓ తో పాటు ప్యానెల్ ఉపాధ్యాయులు జయరాం మరియు పాఠశాల ఉపాధ్యాయులు గోబ్రే నాయక్, సిఆర్పి లక్ష్మీపతి పాల్గొన్నారు.

# బైకులో కర్ణాటక మద్యం తెస్తున్న ఇద్దరు అరెస్ట్



**మదనపల్లి, మేజర్ న్యూస్ :** బైకులో అక్రమంగా కర్ణాటక మద్యం తీస్తున్న ఇద్దరిని మదనపల్లి ఎస్ఈబీ పోలీసులు అరెస్టు చేశారు. సెబ్ సీఐ రమేష్ రెడ్డి కథనం మేరకు.. మదనపల్లి మండలం మాలేపాడు గ్రామం, దేవలంపల్లికి చెందిన ముద్ది మడుగు వెంకటరమణ, మండెం వెంకటరమణ లు బైక్ లో కర్ణాటక రాష్ట్రం నుంచి మదనపల్లికి అక్రమంగా మద్యం తీసుకు వస్తుండగా సమాచారం అందిందన్నారు. వెంటనే రామసముద్రం మండలం, ఆల్చేపల్లి చెక్పోస్ట్ వద్ద తనిఖీలు చేపట్టి ఇద్దరిని అదుపులోకి తీసుకుని వారి వద్ద రూ.28,495 వేల విలువైన ఐదు కేసుల కర్ణాటక మధ్యాన్ని సీజ్ చేసి ఇద్దరినీ అరెస్టు చేశామని తెలిపారు. ఈ కేసులో మద్యం కొనుగోలు చేస్తున్న మరొకరిని త్వరలో అరెస్టు చేస్తామని సీఐ చెప్పారు.

# టిఎన్టియుసి ఉపాధ్యక్షుడుగా రాగిపేట అమీర్ భాషా



**పులివెందుల మేజర్ న్యూస్:** పులివెందుల నియోజకవర్గ ఇంచార్జ్ మారెడ్డి రవీంద్రనాథ్ రెడ్డి ఆదేశాల మేరకు జిల్లా అధ్యక్షులు మల్లెల లింగారెడ్డి టిఎన్టియుసి ఉపాధ్యక్షుడుగా రాగి పేట అమీర్ బాషాను నియమిస్తూ నియామక పత్రాన్ని అందించారు. ఈ సందర్భంగా అమీర్ భాష మాట్లాడుతు నన్ను గుర్తించి తెలుగుదేశం పార్టీ తరపున కార్మికుల సమస్యలపై వైకాపా ప్రభుత్వంపై పోరాడటానికి అవకాశం ఇచ్చిన నియోజకవర్గ ఇంచార్జ్ వర్యులు మారెడ్డి రవీంద్రనాథ్ రెడ్డికి, జిల్లా అధ్యక్షులు మల్లెల లింగారెడ్డికి కృతజ్ఞతలు తెలియజేస్తూ తెలుగుదేశం పార్టీకి శక్తి వంచన లేకుండా కృషి చేస్తానని ఈ సందర్భంగా తెలిపారు.

# 52 మద్యం బాటిల్లు స్వాధీనం



**పోరుమామిళ్ల, మేజర్‌న్యూస్:** పోరుమామిళ్ల ఎస్ఐ .మల్లికార్జున రెడ్డి కి వచ్చిన సమాచారం మేరకు తన సిబ్బంది తో కలసి పోరుమామిళ్ల మండలం కవలకుంట్ల గ్రామానికి దగ్గరలో కవలకుంట్ల కు చెందిన వీర పోగు అబ్రహం, కవలకుంట్ల పాపయ్య అను ఇరువురు ప్రభుత్వ అనుమతి లేకుండా అక్రమంగా మద్యం అమ్ముతున్న వారిని పట్టుకొని, వారి వద్ద నుండి 52 మద్యం సీసాలను స్వాధీనం చేసుకుని కేసు నమోదు చేసినట్లు ఎస్సై తెలిపారు. ఏఎస్ఐ రాజశేఖర్ రెడ్డి, హెడ్ కానిస్టేబుల్ దుర్గా మోహన్ రెడ్డి మరియు కానిస్టేబుల్ లు పాల్గొన్నారు.

# ఎస్పీకి ఏపీ పోలీసు డైరీని అందించిన పోలీసు అసోసియేషన్ సభ్యులు

**అన్నమయ్య బ్యూరో, మేజర్ న్యూస్:** అన్నమయ్య జిల్లా రాయచోటి పోలీసు ప్రధాన కార్యాలయంలో జిల్లా ఎస్పీ బి. కృష్ణారావు ఐపీఎస్‌కి ఏపీ పోలీసు డైరీని జిల్లా పోలీసు అసోసియేషన్ సభ్యులు మంగళవారం అందజేశారు. ఈడైరీలో ఏపీ పోలీసు శాఖకు సంబంధించి, పోలీసుశాఖ జీఓల దగ్గర నుండి ప్రతి ముఖ్యమైన సమాచారం డైరీలో పొందుపరిచడం జరిగిందని వారు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా పోలీసు అసోసియేషన్ సభ్యులు ఆర్ఎస్ఐ .జాఫర్ , హెడ్ కానిస్టేబుల్. ఎన్ .నరసింహులు, ఏఆర్ హెడ్ కానిస్టేబుళ్ళు, వై. శ్రీనివాసులు,బి. వెంకట్ యాదవ్. స్టేట్ కో ఆప్షన్ మెంబర్, పిసి కె. రాజేష్, పిసి హేమంత్ నాథ్ రెడ్డి. ఏఆర్ పిసి. శ్రీనాథ్ రెడ్డి పాల్గొన్నారు.



# 35వ జాతీయ రహదారి భద్రత మాసోత్సవాలు



**కడప బ్యూరో మేజర్ న్యూస్ :**ఫాతిమా ఇన్స్టిట్యూట్ ఆఫ్ మెడికల్ సైన్సెస్, కడప నందు గుడ్ సమ్మరీటన్ లాస్ మీద అవేర్నెస్ ప్రోగ్రాం నిర్వహించాము. ఉప రవాణా కమిషనర్ మీరా ప్రసాద్ మాట్లాడుతూ రోడ్డు ప్రమాద బాధితులను దగ్గరలో ఉన్న హాస్పటల్ కు స్వచ్ఛందంగా చేర్చే గుడ్ సమ్మరీ టెన్స్ కు రక్షణ కల్పించడానికి మోటార్ వాహనాలు చట్టం 1988లో సెక్షన్ 134 మరియు సెంట్రల్ మోటార్ వెహికల్స్ రూల్స్ 1989 లో రూల్ 168 మరియు రూల్ 169 చేర్చినారని, ఈ సెక్షన్ రూల్స్ ద్వారా గుడ్ సమరిటిన్ పూర్తి రక్షణ ఉంటుందని, ప్రమాద బాధితులను దగ్గరలో ఉన్న హాస్పిటల్ కి చేర్చి వారు వెళ్లిపోవచ్చునని వారు ఏ విధమైన మెడికల్ బిల్లులు గాని ఫీజులు గాని చెల్లించవలసిన అవసరం లేదని హాస్పటల్ వద్ద నిరీక్షించవలసిన అవసరం కూడాలేదని ఏవిధమైన పోలీస్ కేసులో ఉండవని తెలియపరిచారు. వారి వివరాలు కూడా వారి అనుమతితో తప్ప నమోదు చేయబడవని అన్నారు. అంతేకాకుండా వారిని ప్రోత్సహించడానికి ఒక్కొక్క యాక్సిడెంట్ కు గుడ్ సమరిటన్ కు రూ.5000 నగదు బహుమతి మరియు ప్రశంసా పత్రం అందిస్తారని . ఒకవేళ ఒక యాక్సిడెంట్ లో సాయం చేసిన తర్వాత గుడ్ సమరిటన్స్ ఒక్కరి కంటే ఎక్కువ మంది ఉంటే అందరికీ.. 5000 రూపాయలు సమానంగా పంచ బడుతుందని, ప్రశంసా పత్రం విడివిడిగా ఒక్కొక్కరికి ఇవ్వబడుతుందని తెలిపారు. మరియు సంవత్సర మొత్తం కాలంలో దేశవ్యాప్తంగా ఎక్కువ యాక్సిడెంట్స్ లో సాయం చేసిన గుడ్ సమరిటిన్ లకు ఒకటి రెండు మూడు బహుమతులు లక్ష రూపాయలు నగదు బహుమతి ప్రశంసా పత్రం కేంద్ర ప్రభుత్వం అందిస్తుందని... అవి తీసుకొనేందుకు ఢిల్లీ వెళ్లి రావడానికి ఖర్చు కూడా ప్రభుత్వ భరిస్తుందని తెలిపారు. వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ రామ మనోహర రెడ్డి గారు మాట్లాడుతూ వాహనాలు నడిపేటప్పుడు రహదారి భద్రత నియమాలు పాటించాలని అన్నారు ట్రాఫిక్ సిఐ సీతారామ రెడ్డి మాట్లాడుతూ టూ వీలర్ పై వెళ్లేవాళ్లు హెల్మెట్ ధరించాలని కారులో ప్రయాణించేవారు సీటు బెల్ట్ ధరించాలని అధిక వేగంతో వాహనాలు నడపరాదని మద్యం మత్తులో వాహనాలు నడపరాదని భద్రత నియమాలన్నీ పాటించాలని అన్నారు. జోన్ 4 గిడుగు వెంకటేశ్వరరావు మాట్లాడుతూ ప్రజలందరూ అవయవదానాలు చేసి మరణంలో కూడా జీవించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో హెచ్ ఓ డి లు, డాక్టర్లు, స్టూడెంట్ లు తదితర సిబ్బంది మోటార్ వాహనాల తనిఖీ అధికారులు విజయభాస్కర్, ప్రసాద్ మరియు రోడ్ సేఫ్టీ ఎన్జీవో రమణ మొదలైన వారు పాల్గొన్నారు.

# సచివాలయ సిబ్బంది సమయపాలన పాటిచాలి : ఎంపీడీవో ఎస్. సుగుణ శ్రీ



**దువ్వూరు,మేజర్ న్యూస్:** రాష్ట్ర ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి ప్రవేశపెట్టిన సచివాలయ వ్యవస్థ ప్రజలకు అందుబాటులో ఉండాలని గ్రామీణ ప్రాం తాలలో సచివాలయాలు నిర్మించి వాటిలో 12 మంది ఉద్యోగస్తుల నియమించిన సంగతి తెలిసిందే. ఈ సచివాలయాల్లో ఉద్యోగస్తులు సమయపాలన పాటించి ప్రజలకు ఆవసరమయ్యే సంక్షేమ పథకాలను అందేటట్లు చూడాలని మండల అభివృద్ధి అధికారి ఎస్. సుగుణ శ్రీ పేర్కొన్నారు. మండల పరిధిలోని గడిపాడు సచివాలయంను ఎస్. సుగుణ శ్రీ తనిఖీ చేశారు. మంగళవారం ఈ సందర్భంగా సచివాలయంలోని రికార్డులను పరిశీలించి వాలంటీర్లతో, సచివాలయ సిబ్బందితో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా అమె మాట్లాడుతూ క్యాస్టసర్వేను, ఆరోగ్య సురక్ష2 సర్వేను పూర్తి చేయాలని వాలంటర్లకు సూచించారు. 9వ తేదీ శుక్రవారం జగనన్న ఆరోగ్య సురక్ష శిబిరం గుడిపాడు గ్రామంలో నిర్వహిస్తున్నట్లు ఆమె తెలిపారు. ఈ ఆరోగ్య శిబిరం అందరు కలిసి విజయవంతం చేయాలని ఎంపీడీవో సూచించారు .సచివాలయ సిబ్బంది ప్రతిరోజు సమ యపాల పాటించాలని ఉదయం 10 గంటలకు హాజరు కావాలని సాయంత్రం 5 గంటలకువెళ్లాలని సూచించారు. రోజుకు 2 సార్లు బయోమెట్రిక్ వేయాలని కూడా తెలిపారు. వాలంటీర్స్ వారానికి మూడు రోజులు తప్పనిసరిగా బయోమెట్రిక్ అటెండెన్స్ వేయాలని సోమ, బుధ, శుక్రవారం లలో తప్పకుండా వేయాలని ఎంపీడీవో సూచించారు. ప్రతిరోజు మధ్యాహ్నం మూడు గంటలకు స్పందన కార్యక్రమం నిర్వహించాలని సచి వాలయానికి వచ్చిన ప్రజలను వారు వచ్చిన పనులను అడిగి తెలుసుకుని పంపించాలని నిబ్బందికి ఆమె సూచించారు. ప్రభుత్వ పథకాలు అర్హులై ఉండి ఇంకా రానివారు ఉంటే వారికి మంజూరు చేయించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఈఓపిఆర్డి శివప్రసాద్ ,పంచాయితీ కార్యదర్శి ఓబులేసు, సచివాలయం కన్వీనర్ గోపిరెడ్డి గురువిరెడ్డి, సచివాలయ సిబ్బంది వాలంటీర్లు పాల్గొన్నారు.

# ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ఆషాడే కార్యక్రమం





**సింహాద్రిపురం మేజర్ న్యూస్:** ప్రాథమిక ఆరోగ్య కేంద్రము సింహాద్రిపురం నందు డాక్టర్ ఎల్లా కుమార్ ఆధ్వర్యంలో ఆషాడే మీటింగ్ జరిగినది. ఈ మీటింగ్ నందు డెమో భారతి మాట్లాడుతూ ప్రతి ఒక్క ఆశ ఈ ఆశ లాగిన్ లో లాగిన్ కావాలని చెప్పారు. ప్రతి ఒక్క ఆశ వారి పరిధిలోని గ్రామాల్లో ఒక్క ఆడబిడ్డ కలిగి గర్భము దాల్చిన స్త్రీల వివరాలు నమోదు చేసుకుని, వాళ్లు స్కాన్ సెంటర్ కి ఎక్కడికి పోతున్నారు మరియు వాళ్లు అబార్షన్స్ ఏమైనా చేయించు కుంటున్నారా, ఎక్కడ చేయించుకుంటున్నారు వాళ్ల వివరములు డాక్యుమెంటేషన్ చేయవలెనని తెలిపారు. ఈ కార్యక్రమాల్లో భాగంగా రమణమ్మ డిప్యూటీ డెమో మాట్లాడుతూ గర్భస్థపూర్వ మరియు గర్భస్థ పిండ లింగ నిర్ధారణ వ్యతిరేక చట్టం గురించి తెలుపుతూ ఈ చట్ట ప్రకారము ఏ గర్భిణీ స్త్రీ అయినా హాస్పిటల్‌కి వెళ్లి స్కాన్ చేయించుకునేటప్పుడు డాక్టర్లను ఆడ ,మగ గురించి అడగరాదని అలా అడిగిన ఎడల అడిగినవారికి చెప్పినవారికి శిక్ష పడునని తెలిపారు, అలా తెలిపిన స్కాన్ సెంటర్ యాజమాన్యానికి మొదటిసారి తప్పిదముగా పదివేల రూపాయలు జరినామా మూడు సంవత్సరములు జైలు, రెండవసారి చెప్పిన ఎడల 50 వేల రూపాయల జరినామా ఐదు సంవత్సరములు జైలు పడునని అంతేకాక హాస్పిటల్ మూసివేయడం జరుగుతుందని తెలిపారు.ఈ మధ్యకాలంలో ఆడపిల్లల సంఖ్య తగ్గుతున్నందువలన జిల్లాలోని ప్రోగ్రాం ఆఫీసర్స్, పోలీస్ డిపార్ట్మెంట్, ఐసిడిఎస్ డిపార్ట్మెంటు కలిసి స్కాన్ సెంటర్స్‌ను ఇన్స్పెక్షన్ చేస్తున్నారని మరియు డేకాయ్ ఆపరేషన్ చేస్తున్నారని తెలిపారు. డాక్టర్ ఎల్లా కుమార్ మాట్లాడుతూ మార్చి3,4 5, తేదీలలో పల్స్ పోలియో కార్యక్రమం జరుగుతున్నందువలన ఆసుపత్రి సిబ్బందికి, సిహెచ్ఓ లకి, ఏఎన్ఎంకి, మరియు ఆశ వర్కర్స్‌కి పల్స్ పోలియో ప్రోగ్రాం పై ట్రైనింగ్ ఇచ్చాడు. మరియు డి వార్మింగ్ డే గురించి తెలిపరు.

# స్మగ్లర్లకు అసెంబ్లీ టిక్కెట్లు ఇచ్చే జగన్ ప్రభుత్వంలో పోలీసులకూ భద్రత లేదు



## మసీదులో ప్రార్థనలు చేసిన కలెక్టర్ అభిషిక్త్ కిశోర్

**అన్నమయ్య బ్యూరో,మేజర్ న్యూస్:** అన్నమయ్య జిల్లా లోని రాయచోటి ఠాణా సర్కిల్ లోని పెద్ద జామియా మసీదును జిల్లా కలెక్టర్ అభిషిక్త్ కిశోర్ జాయింట్ కలెక్టర్ ఫర్మాన్ అహ్మద్ ఖాన్, మునిసిపల్ ఛైర్మన్ ఫయాజ్ భాషలతో కలసి సందర్శించారు. ఈ సందర్భంగా మసీదు మత పెద్దలు కలెక్టర్, జేసిలకు ఘనంగా స్వాగతం పలికారు. జామియా మసీదు యొక్క విశేషాలను కలెక్టర్, జేసీలకు వివరించారు. అనంతరం మత పెద్దలతో కలిసి కలెక్టరు, జేసి, మునిసిపల్ ఛైర్మన్ ఫయాజ్ భాషా అన్నమయ్య జిల్లా మైనార్టీ అధ్యక్షులు వేపారీ మహమ్మద్ ఖాన్ ప్రార్థనలు చేశారు. ఈ కార్యక్రమంలో వివిధ ముస్లిం నాయకులు పాల్గొన్నారు.

## ప్రజలు ఆరోగ్యం పట్ల అవగాహన కల్గి ఉండాలి



**ప్రొద్దుటూరు అర్బన్ మేజర్ న్యూస్:** మండలం లోని కామనూరు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం చౌటపల్లె సచివాలయం వద్ద వైద్యాధికారి డా. శ్రీనివాస్ ఆధ్వర్యాన జరిగిన జగనన్న ఆరోగ్య సురక్ష -2 కార్యక్రమంలో 273 మంది ప్రజలకు వివిధరకాల ఆరోగ్య సమస్య లకు డా.శ్రీనివాస్ జనరల్ మెడిసిన్ డా. హిమబిందు చిన్న పిల్లల వైద్యులు డా. సుధేష్ణ జనరల్ ఫీజిషియన్, ఆప్తాలిక్ ఆఫీసర్ కె.జే.రఘురామిరెడ్డి కార్య క్రమం లో సేవలను అందించారు. మందులను ఉచితంగా పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంను జిల్లా వైద్య ఆరోగ్య శాఖ డిప్యూటీ డిఎంహెచ్ఓ డా. శాంతికళ పర్యవేక్షించారు. డా.శాంతికళ మాట్లాడుతూ ఇలాంటి వైద్య ఆరోగ్య పరమైన సేవలను ప్రజలు ఉపయోగించు కోవాలని జబ్బుల పట్ల అవగాహన కలిగి ఉండాలని కోరారు.ఆరోగ్యశ్రీ పథకం ద్వార ప్రజలు ఇరవై ఐదు లక్షల రూపాయల వరకు చికిత్స పొందవచ్చని పేర్కొన్నారు.ఈ కార్య క్రమంలో సీహెచ్ఓ క్రిష్టమ్మ సూపర్ వైజర్ బి.వి.వర ప్రసాద్, చంద్రకళలి ,ఫార్మాసిస్టు శ్రీధర్ ఆరోగ్య సిబ్బంది సుబ్బయ్య, ప్రణీత సంధ్య , గౌతమి దివ్య లక్ష్మి అంజలి శిరీష , నరసింహ గంగాధర్, నాగేంద్ర, హెల్త్ అసిస్టెంట్స్ సుబ్బయ్య చంద్ర శేఖర్ శ్రీనివాస్ ఆరోగ్య కార్యకర్తలు విజయలక్ష్మి సుజాత వేదా ప్రమీల డీఈఓ ప్రసన్న సచివాలయ పంచాయతీ కార్యదర్శి నాగేంద్ర డీపీ ఓబులేసు సిబ్బంది ఆషా కార్యకర్తలు సువార్తమ్మ లక్ష్మి దేవి పుష్ప మేరి వరలక్ష్మి లక్ష్మిదేవి సుజాత పాల్గొన్నారు.

## చెత్తతో సంపదను సృష్టించడానికి ప్రభుత్వం చర్యలు

**- జిల్లా పంచాయతీ అధికారిణి ఎం.ధనలక్ష్మి**

మదనపల్లె,మేజర్ న్యూస్ : చెత్తతో సంపదను సృష్టించడానికే ప్రభుత్వం సంపద సృష్టి కేంద్రాలను నిర్మించిందని జిల్లా పంచాయతీ అధికారిణి ఎం.ధనలక్ష్మి పేర్కొన్నారు. మంగళవారం ఆమె మదనపల్లి నియోజకవర్గం,మాలెపాడు పంచాయతీలోని సంపద సృష్టి కేంద్రాన్ని పరిశీలించి,గ్రామ సచివాలయాన్ని తనిఖీ చేశారు.ఈ సందర్భంగా డీపీఓ ధనలక్ష్మి మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాల్లో పంచాయతీ సిబ్బంది,క్లాప్ మిత్రలు ప్రజల నుండి తడి,పొడి చెత్తను సేకరించి సంపదను సృష్టించాలన్నారు.ఇందులో వచ్చే ఆదాయాన్ని క్లాత్ మిత్రాల వేతనాలకు వినియోగించుకోవాలన్నారు.క్లాత్ మిత్రులకు సకాలంలో వేతనాలు అందే విధంగా చూడాలన్నారు.అనంతరం స్థానిక గ్రామ సచివాలయాన్ని తనిఖీ చేసి రిజిస్టర్లను పరిశీలించారు. రిజిస్టర్లను సక్రమంగా మెయింటైన్ చేయాలని,విధుల్లో అలసత్వం వహించరాదని సిబ్బందికి సూచించారు.ప్రజలకు నిరంతరం అందుబాటులో ఉండి వారి సమస్యల పరిష్కా రానికి చొరవచూపాల న్నారు. ఈ కార్యక్రమంలో మాలేపాడు సర్పంచ్ వై. గణేష్, పంచాయతీ కార్యదర్శి మనోహార్ మరియు సిబ్బంది పాల్గొన్నారు.



**-ఎర్ర చందనం దొంగల దాడిలో పోలీసులు చనిపోవడం బాధాకరం**

**-వైసీపీ స్మగ్లింగ్ కు అడ్డురాకుండా ప్రభుత్వ టాస్క్ ఫోర్స్ ను నిర్వీర్యం చేసింది**

**-టిడిపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బత్యాల**



**రాజంపేట ప్రతినిధి మేజర్ న్యూస్ :** స్మగ్లర్లకు టిక్కెట్లు ఇచ్చే జగన్ ప్రభుత్వంలో పోలీసులకూ భద్రత లేదని మాజీ ఎమ్మెల్సీ, తెలుగుదేశం పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రాజంపేట నియోజకవర్గ ఇంచార్జ్ బత్యాల చంగల్ రాయుడు మంగళవారం నాడు ప్రెస్‌నోట్ విడుదల చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అన్నమయ్య జిల్లాలో ఎర్రచందనం దొంగల చేతిలో పోలీసు కానిస్టేబుల్ చనిపోవడం బాధాకరం, అన్నమయ్య జిల్లా కె.వి.పల్లి మండలంలో కూంబింగ్ నిర్వహిస్తున్న టాస్క్ ఫోర్స్ పోలీసులపై ఎర్రచందనం స్మగ్లర్లు దాడులకు పాల్పడ్డారు.లిలిఎర్రచందనం తరలిస్తున్న వాహనాన్ని ఆపే ప్రయత్నం చేసిన పోలీసులను స్మగ్లర్లు తమ వాహనంతో ఢీ కొట్టారు. ఈ క్రమంలో వారిని అడ్డుకోబోయిన 14వ బెటాలియన్ కానిస్టేబుల్ గణేష్ మృతి చెందడం బాధాకరం.ఎర్రచందనం స్మగ్లర్లకు అసెంబ్లీ టిక్కెట్లు ఇచ్చే సంస్కృతి ఉన్న వైసీపీ పార్టీ అధికారంలో ఉంటే...వ్యవస్థలు ఎలా మనగలుగుతాయని ప్రశ్నించారు. స్మగ్లర్లు, గూండాలకు సీఎం ప్రాధాన్యమిస్తుంటే వాళ్లు పోలీసులను ఏం లెక్క చేస్తారని ప్రశ్నించారు.తెలుగుదేశం ప్రభుత్వంలో ఎర్రచందనం దొంగలపై నాడు కఠినంగా వ్యవహరించామన్నారు. ఎర్రచందనం వైపు స్మగ్లర్లు చూడాలంటేనే భయపడే పరిస్థితి ఉండేదని గుర్తుచేశారు.లినాడు స్మగ్లింగ్ ను అరికట్టడం కోసం పటిష్టంగా పనిచేసిన టాస్క్ ఫోర్స్ ను ఈ ప్రభుత్వం ఉద్దేశ్య పూర్వకంగా నిర్వీర్యం చేసిందని ఆరోపించారు. వ్యవస్థలు గాడి తప్పినప్పుడు అందులో అందరూ బాధితులేఅవుతారని ఇప్పుడు గణేష్ మృతికి ఈ అధికారులు, ప్రభుత్వం ఏం సమాధానం చెపుతుందని ప్రశ్నించారు. పోలీసులపై ఎర్రచందనం దొంగలు దాడులు చేయడం, ప్రాణాలు తీయడం రాష్ట్రంలో దారుణ పరిస్థితులకు అద్దం పడుతోందని ఆవేదన వ్యక్తం చేశారు.లివిధినిర్వహణలో ప్రాణాలు కోల్పోయిన గణేష్ కుటుంబాన్ని ప్రభుత్వం ఆదుకోవాలని ఎర్ర చందనం స్మగ్లర్లపై ఇప్పటికైనా కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు పాల్గొన్నారు

## అభివృద్ధి తెలుగుదేశం పార్టీతోనే సాధ్యం



**ప్రొద్దుటూరు అర్బన్ మేజర్ న్యూస్:** స్థానిక పురపాలక పరిధిలో 41 వ వార్డు సూపర్ బజార్ రోడ్డు నాగుల కట్ట వద్ద బాబు షూరిటీ భవిష్యత్తుకు గ్యారెంటీ కార్యక్రమం పట్టణంలో, నియోజకవర్గంలో గత పది సంవత్సరాలలో అభివృద్ధి ఏమాత్రం ముందుకు సాగలేదు. ఏ ఏరియాలో చూసిన దుర్గంధం, దోమలు, పాడైపోయిన రోడ్లు, పనిచేయని వీధిలైట్లు ఇలా సమస్యల వలయంగా మారి, ఈ ఎమ్మెల్యే రాచమల్లు పాలనలో మన నియోజకవర్గం అభివృద్ధికి దూరమైంద ని అన్నారు. రాబోయే ఎన్నికల్లో టిడిపి ఇంచార్జ్, ఎమ్మెల్యే అభ్యర్థి జి వి ప్రవీణ్ కుమార్ రెడ్డి కి ఓటు వేసి ఒక్క అవకాశం ఇవ్వాలని, అభివృద్ధి అంటే ఏమిటో చేసి చూపిస్తారని వారి సతీమణి మౌనిక రెడ్డి, సోదరి హరిత రెడ్డి ఇంటింటి ప్రచారంలో ప్రజలకు విజ్ఞప్తి చేశారు. అలాగే రాష్ట్రంలో బాబు పాలన రావాల్సిన అవసరాన్ని ప్రజలకు వివరించారు. ఈ కార్యక్రమంలో 41 వార్డ్ శూలం శివప్రసాద్, లక్ష్మీదేవి,40 వల్లా లక్ష్మీదేవి ,38 వార్డ్ ఇట్టే సునీల్ కుమార్,35 వార్డ్ సబ్బు, 37 పొట్టి పాటి గంగాధర్,మాజీ కౌన్సిలర్ భాగ్యమ్మ, రాష్ట్ర బిసి సెల్ కార్యదర్శి తాటి శ్రీనివాస్ యాదవ్, కడప పార్లమెంట్ అధికార ప్రతినిధి ఆవుల దస్తగిరయ్య, రాజుపాలెం మండల కన్వీనర్ ధనిరెడ్డి విశ్వనాథరెడ్డి ,భగసింగ్ కాలనీ పట్నం మాబాష, గోపవరం గగ్గుటూరి గౌస్ మొహిద్దీన్, ఆచార్య కాలనీ మార్లల ప్రతాపరెడ్డి, హోటల్ మధు,టిడిపి నాయకులు కార్యకర్తలు నందమూరి అభిమానులు పెదసంఖ్యలో పాల్గొన్నారు.

## దిగురాచపల్లి రైతులను ఆదుకోవాలని కలెక్టర్‌కు వినతి

**అన్నమయ్య బ్యూరో, మేజర్ న్యూస్:** అన్నమయ్య జిల్లా కలెక్టర్ అభిషిక్త్ కిషోర్ ను మంగళవారం రాజంపేట నియోజకవర్గం వైఎస్ఆర్సిపి యువ నాయకుడు , స్వయానా మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి మేనల్లుడు (విజయ సాగర్ రెడ్డి) మదన్ రెడ్డి కలిశారు. అన్నమయ్య జిల్లా రాజంపేట నియోజకవర్గం లోని వీరబల్లి మండలం దివరాచపల్లికి సమీపాన ప్రాంతంలో సోలార్ ప్రాజెక్టు పడడం వలన రైతులు నష్టపోయే సూచనలు ఉన్నాయని ఆ సోలార్ ప్రాజెక్టు వారి నుంచి రైతులను ఆదుకునేలా వారికి న్యాయం జరిగేలా చూడాల్సిన బాధ్యత ఎంతైనా ఉందని రైతుల తరపున కలెక్టర్కు వినతిపత్రం అందజేశారు అదేవిధంగా మండల పరిధిలోని పలు సమస్యలను కలెక్టర్ దృష్టికి తీసుకొచ్చారు. ముఖ్యంగా వంగిమల్ల గ్రామ ప్రజలు అటవీ ప్రాంత సమీపాన ఉండడంతో వారికి ఎంతైనా ఆదుకోవాల్సిన అవసరం ఉందని తెలిపారు. ఈ కార్యక్రమంలో మదన్ రెడ్డితోపాటు దిగువ రాచ పల్లె గ్రామంలోని రైతులు కూడా పాల్గొన్నారు.



## రూ. 5.85 లక్షలు పలికిన నిత్యపూజ స్వామి తలనీలాలు

**సిద్ధవటం మేజర్ న్యూస్:** నిత్యపూజ స్వామి తలనీలాలు రూ. 5.85 లక్షలు ధర పలికా యి. సిద్ధవటం మండలంలోని వంతాటిపల్లి గ్రామ శివారులో లంకమల అభయారణ్యంలో వెలసిన శ్రీ నిత్యపూజ స్వామి కోనలో శివరాత్రి మహోత్సవాల సందర్భంగా మంగళవారం సిద్ధవటం రంగనాయక స్వామి ఆలయంలో దేవాదాయ, ధర్మాదాయ శాఖ అధికారులు తలనీలాల వేలంపాటను నిర్వహించారు. ఈ వేలంపాటలో మండలకేంద్రమైన సిద్ధవటానికి చెందిన కే. విజయ్ భాస్కర్ రూ.5.85 లక్షలకు తలనీలాలను దక్కించుకున్నారు. వేలం పాటకు ప్రొద్దుటూరు, సిద్ధవటం, మైదుకూరు, కడప జ్యోతి, వంతాటిపల్లె ప్రాంతాలకు చెందిన 13 మంది పాట దారులు ఒక్కొక్కరు లక్ష రూపాయలు ధరావత్తు చెల్లించి వేలం పాటలో పాల్గొన్నారు. ఇందులో హెచ్చు పాటదారుడు కే. విజయ్ భాస్కర్ రూ.5.85 లక్షలకు దక్కించుకున్నారు. గత ఏడాది నిర్వహించిన వేలం పాటలో తలనీలాలు రూ.5.77 లక్షలు ధర పలుకగా ఈ ఏడాది రూ. 8 వేలు ఆలయ ఆదాయం పెరిగినట్లు నిత్యపూజ ఆలయ కార్యనిర్వాహణాధికారి మోహన్ రెడ్డి, ఆలయ ఛైర్మెన్ కొండారెడ్డి లు తెలిపారు.



## జాబ్ కార్డ్ ఉన్నవారికి 100 రోజులు ఉపాధి

### – డిస్టిక్ ప్రోగ్రాం కోఆర్డినేటర్ మహేష్ కుమార్ రెడ్డి

**పెద్దమండ్యం, మేజర్‌న్యూస్ :** పెద్దమండ్యం ఉపాధి హామీ భవనంలో మంగళవారం డిస్టిక్ ప్రోగ్రాం కోఆర్డినేటర్ మహేష్ కుమార్ రెడ్డి ఆధ్వర్యంలో టెక్నికల్ అసిస్టెంట్ లు, ఫీల్డ్ అసిస్టెంట్లతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం ప్రతి ఒక్కరికి పనులు కల్పించడం కోసం జాతీయ ఉపాధి హామీ పథకం ప్రవేశపెట్టిందని, అందువలన జాబ్ కార్డ్ కలిగిన ప్రతి ఒక్కరికి ఉపాధి పనులు కల్పించాలని అన్నారు. ఈ సమావేశంలో ఆయన మాట్లాడుతూ జాబ్ కార్డ్ కలిగిన ప్రతి ఒక్కరుకు 100 రోజుల పని కల్పించాలని, ముఖ్యంగా చెరువుల్లో పూడికతీత, పండ్ల తోటలు పెంపకం చేపట్టాలని ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో ఏ పి డి మధు బాబు, పి ఓ మురళి, టెక్నికల్ అసిస్టెంట్ లు,కుమార్, శంకర, సోమశేఖర్, భూదేవి, ఫీల్డ్ అసిస్టెంట్లు పాల్గొన్నారు.


సమావేశంలో మాట్లాడుతూన్న మహేష్ కుమార్ రెడ్డి

## తంబళ్లపల్లె ఎంపీడీవోగా జి.కృష్ణమూర్తి బాధ్యతలు


ఎంపీడీవో కృష్ణమూర్తిని సన్మానిస్తున్న సిబ్బంది

**తంబళ్లపల్లె, మేజర్ న్యూస్ :** తంబళ్లపల్లె ఎంపీడీవోగా నూతన ఎంపీడీవోగా జి కృష్ణమూర్తి బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా ఎంపీడీవో మాట్లాడుతూ మండలాన్ని ఎమ్మెల్యే పెద్దిరెడ్డి ద్వారకనాథ్ రెడ్డి, ఎంపీపీ అనసూయ నారాయణరెడ్డి, ఎంపీటీసీలు, సర్పంచుల సహకారంతో అభివృద్ధిలో పరుగులు పెట్టిస్తానని ధీమాగా అన్నారు. ఈయన కడప జిల్లా సింహాద్రిపురం మండలం నుండి ఎన్నికల నియమావళి లో భాగంగా ఇక్కడకు బదిలీపై వచ్చారు. మండల స్థాయి అధికారులు, ఉపాధి హామీ సిబ్బంది, సచివాలయ సిబ్బంది,వాలంటీర్లు,కార్యాలయసిబ్బందితనకుపూర్తిసహకారం అందించాలనికోరారు. ఈసందర్భంగాఎంపీడీవోనుఅధికారులు,కార్యాలయ సిబ్బంది ఘనంగాసన్మానించిస్వాగతించారు. ఈకార్యక్రమంలో ఏవో ఆనంద్ కుమార్, కార్యదర్శిలు నరసింహులు, సాకమ్మ, గీతా లక్ష్మి, ఎస్ ఏ బాలకృష్ణ నాయక్, జేఏవివేకానంద,సిఓకళావతి,రహీం,రమ్య, షాహిద్ తదితరులు పాల్గొన్నారు.

## బయోటెక్నాలజీలో మాధవికి వైవియు డాక్టరేట్



**కడప మేజర్‌న్యూస్ :** యోగి వేమన విశ్వవిద్యాలయం బయో టెక్నాలజీ పరిశోధకురాలు ఎం.మాధవి కి విశ్వవిద్యాలయం డాక్టరేట్ ను ప్రకటించింది. బయో టెక్నాలజీ ఆచార్యులు పి. చంద్రమతి శంకర్ పర్యవేక్షణలో " మైక్రో ప్రాపగేషన్ అండ్ కన్జర్వేషన్ ఆఫ్ ఆర్కిడ్ స్పీసిస్ ఆఫ్ శేషాచల హిల్స్ ఇన్ ఆంధ్ర ప్రదేశ్ త్రూ ప్లాంట్ టిష్యూస్ కల్చర్" అనే అంశంపై పరిశోధన చేసి సిద్ధాంత గ్రంథాన్ని పరీక్షల విభాగానికి సమర్పించారు. విశ్వవిద్యాలయ ఉపకులపతి ఆచార్య చింతా సుధాకర్ మార్గదర్శకంలో ఏర్పాటైన నిపుణుల బృందం సిద్ధాంత గ్రంథాన్ని పరీక్షించి పీహెచ్డీ అర్హత ఉన్నట్లు ప్రకటించారు. ఈ మేరకు ఎం మాధవికి విశ్వవిద్యాలయ పరీక్షల నియంత్రణ అధికారి ఆచార్య ఎన్ ఈశ్వర్ రెడ్డి డాక్టరేట్ నోటిఫికేషన్ జారీ చేశారు. మాధవి రాసిన పరిశోధన పత్రాలు పలు జాతీయఅంతర్జాతీయజర్నల్స్‌లో ప్రచురితమయ్యాయి. డాక్టరేట్ అందుకున్న మాధవిని విశ్వవిద్యాలయ ఉపకులపతి ఆచార్య చింతా సుధాకర్, కుల సచివులు ఆచార్య వై.పి. వెంకటసుబ్బయ్య, ప్రధానాచార్యులు ఎస్ రఘునాథ్ రెడ్డిబయోటెక్నాలజీశాఖ అధ్యాపకులు స్కాలర్లు విద్యార్థులు అభినందించారు.

## ఏపీఎస్ ఇంక్రిమెంట్ వెంటనే అర్హత కలిగిన వారికి చెల్లించాలి



**జమ్మలమడుగు మేజర్‌న్యూస్ :** ఏఏఎస్ పెండింగ్లో ఉన్న ఇంక్రిమెంట్లను ప్రతి ఒక్కరికి వెంటనే ఉద్యోగస్తులకు ఇవ్వాలని ఎన్ఎంయు రాష్ట్ర ఉపాధ్యక్షుడు పి.వి శివారెడ్డి కడప రీజినల్ కార్యదర్శి పి సుధాకర్లు తెలిపారు మంగళవారం డిపో ఆధ్వర్యంలో జరిగిన సమావేశంలో వారు మాట్లాడుతూ కడప డి పిటిఓ ఆఫీస్ నందు ఎన్ఎంయు రాష్ట్ర కమిటీ ఈడీలతో జరిపిన చర్చల్లో ఈ డి చెప్పిన విధంగా కడప రీజియన్ లోని అన్ని డిపోలలో పెండి ంగ్లో ఉన్న ఏఏఎస్ ఇంక్రిమెంట్లను వెంటనే అర్హత కలిగిన ఉద్యోగస్తులకు ఇవ్వాలని, సస్పెండ్ రిమూవ్డ్ అప్పిల్ లను సామరస్యంగా పరిష్కరిం చాలని, చిన్న చిన్న తప్పులకేడిపోస్పేర్‌లోఉన్నఉద్యోగస్తులనుడ్యూటీలకుపంపించాలని, కౌన్సిలింగ్ పేరిట డిపిటిఓ ఆఫీసుకు పిలవడం మాను కోవాలని, పెండింగ్లో ఉన్న ఛార్జ్ షీట్లనువెంటనే పరిష్కరించాలని కడప రీజియన్‌లో ఉన్న డిపోల్లో సమస్యలను పరిష్కరించాలనిఈరోజు కడప డిపిటిఓ గోపాల్ రెడ్డికి,కడపడిప్యూటీ సీఎంఈ భాస్కర్ ఎన్ఎంయు రాష్ట్ర ముఖ్య ఉపాధ్యక్షులు పి వి శివారెడ్డి కడప రీజినల్ కార్యదర్శిపిసుధాకర్‌జమ్మలమడుగుగ్యారేజీకార్యదర్శి యస్ యం వలి కోరారు

## బిఎల్‌ఓలు క్లెయిమ్స్‌ను జాగ్రత్తగా తనిఖీ చేయాలి

### రిజిస్ట్రేషన్ల ప్రక్రియ వేగవంతం చేయాలి – తహసీల్దార్ మురాషావలి



**సిద్దవటం మేజర్‌న్యూస్ :** బిఎల్‌ఓ లు క్లెయిమ్స్ ను అప్రూవల్ చేసేటప్పుడు జాగ్రత్తగా తనిఖీ చేసి నిక్కచ్చిగా వ్యవహరించాలని సిద్దవటం తహసీల్దార్ మురాషావలి సూచించారు. మండలకేంద్రమైన సిద్దవటం తహసీల్దార్ కార్యాలయంలో మంగళవారం బిఎల్‌ఓ ల సమావేశం జరిగింది. ఈ సందర్బంగా ఆయన మాట్లాడుతూ జనవరి 23వ తేది నుంచి వచ్చిన క్లెయిమ్స్ పెండింగ్ లో ఉన్నట్లయితే క్లియర్ చేయాలని బిఎల్‌ఓ లకు ఆదేశించా మన్నారు. అలాగేసిద్దవటంమండలంలోనిసిద్దవటం, మాధవరం-1,మాధవరం -2, వంతా టిపల్లి, పెద్దపల్లి, ఉప్పరపల్లి సచివాలయాలను తనిఖీ చేశామన్నారు. ఆయా సచివాలయాల్లో విధులు నిర్వహిస్తున్న సిబ్బంది హాజరును ఆన్లైన్, మ్యానువల్ పరిశీలించడం జరిగిందన్నారు. అలాగే సచివాలయాల్లో జరుగుతున్న రిజిస్ట్రేషన్ల ప్రక్రియను వేగవంతం చేయాలని సూచించినట్లు ఆయన తెలిపారు.

## నాయి బ్రాహ్మణుల ఆత్మీయ సమావేశంలో టిడిపి తీర్థం పుచ్చుకున్న 100 కుటుంబాలు



**కడప బ్యూరో మేజర్ న్యూస్ :** కడప నగరంలో నాయి బ్రాహ్మణుల ఆత్మీయ సమావేశం, అశోక్ నగర్ రామాలయం నుంచి నాయి బ్రాహ్మణులంతా భారీ ర్యాలీగా చిన్న చౌక్ లోని వి డి ఆర్ బ్యాంక్ అవుట్ హాల్లో సమావేశం నిర్వహించారు, ఈ కార్యక్రమానికి తెలుగుదేశం పార్టీ పొలిట్ బ్యూరో సభ్యులుఆర్‌శ్రీనివాసులు రెడ్డి, కడప నియోజకవర్గ టిడిపి ఇన్చార్జ్ మాధవి రెడ్డి, జనసేన నాయకులు సుంకర శ్రీనివాస్, కిషోర్ రెడ్డి లు పాల్గొన్నారు, అనంతరం నాయి బ్రాహ్మణులకు కండవ కప్పి టిడిపి పార్టీలోకి ఆహ్వానించారు, ఈ సందర్భంగా వారుమాట్లాడుతూ100కుటుంబాలునాయి బ్రాహ్మణులు చేరడం తెలుగుదేశం పార్టీపై నమ్మకం అన్నారు, ఎన్నికలు వచ్చేలోపు కడపలో తెలుగు దేశం పార్టీలోనే అందరూ చేరుతారు అన్నారు, కడపతెలుగుదేశంపార్టీతోనే అభివృద్ధి చెందుతుంద న్నారు, ఈ కార్యక్రమంలో సురేష్ సుబ్బయ్య చిన్నప్ప సుబ్బరాయుడు రమణ శివకొండ రెడ్డి, నాయి బ్రాహ్మణులు తదితరులు పాల్గొన్నారు..



## వైద్య ఆరోగ్య సిబ్బంది స్థానికంగా ఉండాలి

### ఎంపీపీ మేడ విజయభాస్కర్ రెడ్డి

**నందలూరు మేజర్‌న్యూస్ :** మండల ప్రభుత్వ వైద్యులు, వైద్య ఆరోగ్య సిబ్బంది స్థానికంగా నివాసం ఉండాలని హాస్పిటల్ డెవలప్మెంట్ సొసైటీ అధ్యక్షులు, ఎంపీపీ మేడ విజయభాస్కర్ రెడ్డి అన్నారు. మంగళవారం మండల ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో హాస్పిటల్ డెవలప్ సొసైటీ కమిటీ మీటింగ్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంపీపీ మాట్లాడుతూ డాక్టర్లు ఫ్యామిలీఫిషియన్‌కాన్సెప్ట్(104)కుతప్పనిసరిగాహాజరు కావాలని, గర్భవంతులను పరీక్షించి కాన్పులను నిర్వహించాలని సూచించారు. అనంతరం ఆసుపత్రిలో వార్డ్, ఫార్మసీ, కాన్పుల గది సందర్శించి శుభ్రముగా ఉంచుకోవాలని సూచించారు. ఈ సమావేశానికి ప్రాథమిక ఆరోగ్యకేంద్ర వైద్యాధికారులు డాక్టర్ శరత్ కమల్, డాక్టర్ కార్తిక్ విశ్వనాథ్ , మండల అభివృద్ధి అధికారి బుక్కే శేఖర్ నాయక్ ,అన్నమయ్య జిల్లా వక్ఫ్ బోర్డు కార్యదర్శి సయ్యద్ అమీర్,స్థానికనాయకులుఆరుముగంవిశ్వనాథ్ , సిహెచ్ఓ వెంకటనారాయణ, ప్రాథమిక ఆరోగ్య కేంద్ర సిబ్బంది, ఆశ కార్యకర్తలు పాల్గొన్నారు.


సమావేశంలో మాట్లాడుతున్న ఎంపీపీ

## నాయి బ్రాహ్మణుల సంక్షేమానికి సీఎం జగన్ పెద్దపేట

### – మాజీ ఎమ్మెల్యే,ఎమ్మెల్సీ డాక్టర్ దేశాయ్ తిప్పారెడ్డి



**మదనపల్లె,మేజర్‌న్యూస్ :** నాయి బ్రాహ్మణుల సంక్షేమానికి సీఎం జగన్ పెద్దపేట వేశారని మదనపల్లె మాజీ ఎమ్మెల్యే,ఎమ్మెల్సీ డాక్టర్ దేశాయ్ తిప్పారెడ్డి పేర్కొన్నారు. మంగళవారం తిప్పారెడ్డి కార్యాలయంలో నాయి బ్రాహ్మణ సంక్షేమ క్యాలెండర్-2024ను ఆ సంఘం నాయకులతో కలిసి ఘనంగా ఆవిష్కరించారు. ఈ సందర్భంగా డాక్టర్ తిప్పారెడ్డి మాట్లాడుతూ వైకాపా అధికారంలోకి వచ్చిన తర్వాత సెలూన్ షాపు ఏర్పాటు చేసుకున్న ప్రతి ఒక్కరికి ఏడాదికి రూ.10 వేలతోపాటు 150 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్ అందజేస్తున్నారన్నారు. ప్రముఖ పుణ్యక్షేత్రమైన తిరుమలతోపాటు రాష్ట్రంలో 1150 దేవాలయాల పాలకమండళ్లలో సభ్యులుగా నియమించడం, నాయి బ్రాహ్మణ వెల్ఫేర్ కమిటీ కాలపరిమితిని రెండు సంవత్సరాలకు పొడిగించడం, నాయి బ్రాహ్మణులను కించపరిచే విధంగా మాట్లాడితే వారిపై చర్యలు తీసుకోవడం జరుగుతోంద న్నారు. నాయి బ్రాహ్మణ సంఘంరాష్ట్రఅధ్యక్షులు సిద్ధవటం యానాదయ్యను టిటిడి బోర్డు మెం బరుగా నియమించి సముచిత స్థానం కల్పించారని గుర్తు చేశారు. కావున త్వరలో జరుగబోవు శాసనసభ ఎన్నికల్లో వైఎస్సార్‌సీపి,ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డిని మరోసారి గెలిపించాలని ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో పాల ఏకిరి సంఘం రాష్ట్ర అధ్యక్షులు జెన్నే రాజేంద్ర నాయుడు,రజక సంఘం నాయకులు రెడ్డప్ప, నాయి బ్రాహ్మణ సంక్షేమ సంఘం ఉమ్మడి చిత్తూరు జిల్లాల అధ్యక్షులు ఎం.సుబ్రహ్మణ్యం, రాష్ట్ర కార్యదర్శి బి.సుబ్రహ్మణ్యం,రాష్ట్ర ప్రచార కార్యదర్శి ఎస్.వెంకటస్వామి,రాష్ట్ర యువజన అధ్యక్షుడు ఎ.విశ్వనాథ్, వీరభద్ర,యు. విశ్వనాథ్, సి.శ్రీదేవి, నాగరాజు, ఎం.శంకర, మంజునాథ్, సి.భానుప్రియ, సాయిప్రసాద్, సి.బాలసుబ్ర హ్మణ్యం, సి.గంగాధరం,బి .మల్లికార్జున, ఆర్.కరు ణాకర్,కే.రామలింగ,ఏ.వినోద్ కుమార్, బి.సుధాకర్, సి.బాలాజీ,రెడ్డప్ప తదితరులు పాల్గొన్నారు.

# ఎస్సై అనిల్ కుమార్‌ను కలిసిన వైఎస్ఆర్ సీపీ నాయకులు



**సింహాద్రిపురం మేజర్‌న్యూస్ :** సింహాద్రిపురం పోలీస్ స్టేషన్ లో నూతనంగా బాధ్యతలు చేపట్టిన ఎస్ఐ అనిల్ కుమార్ ను మంగళవారం ఉదయం వైఎస్ఆర్సిపి నాయకులు సూర్యనారాయణ టెంకాయ రాము, కగేశ్వర, ఎమ్మార్పీఎస్ నాయకులు పి. గంగరాజు, రఘు కలిశారు. ఈ సందర్భంగా ఎస్సైఅనిల్‌కుమార్‌కుపూలబొకేలుఇచ్చి శాలువాలతో ఘనంగా సత్కరించారు. బదిలీలలో భాగంగా సింహాద్రిపురం ఎస్ఐగా ఇక్కడికి రావడం ఆనందంగా ఉందని వైఎస్ఆర్సిపి నాయకులు సూర్యనారాయణ పేర్కొన్నారు.

# పులివెందుల అర్బన్ సిఐగా శంకర్ రెడ్డి



**పులివెందుల అర్బన్ మేజర్ న్యూస్ :** పులివెందుల పట్టణ అర్బన్ సీఐగా శంకర్ రెడ్డి మంగళవారం బాధ్యతలు చేపట్టారు. ఈయన గతంలో తాడిపత్రి రూరల్ సీఐగా విధులునిర్వహిస్తూ బదిలీ పైన పులివెందుల అర్బన్ సిఐగా నియామకమయ్యారు. ఈ సందర్భంగా సిఐ శంకర్ రెడ్డి మాట్లాడుతూ ఎవరైనా అసాంఘిక కార్యక్రమాలు నిర్వహిస్తే సహించేది లేదని హెచ్చరించారు. తమ సిబ్బంది ప్రజల తో స్నేహభావంతో ఉంటూ సమస్యలను పరిష్కరించాలని అప్పుడే పోలీసు వ్యవస్థ పై నమ్మకం కలుగుతుందని పేర్కొన్నారు.

# రోడ్డు ప్రమాద భాదితులను ఆదుకోండి

## ట్రాఫిక్ -యం.వి.ఐ ఇన్స్పెక్టర్లు సురేష్ రెడ్డి, ప్రసాద్



**పులివెందుల మేజర్ న్యూస్ :** రోడ్డు ప్రమాద బాధితులను గుర్తించిన వెంటనే వారికి అన్ని సహాయ సహకారాలు అందించి, వారు వెంటనే చికిత్స పొందే విధముగా తక్షణ చర్యలు తీసుకొని, ప్రాణాపాయం నుండి రక్షించాలనిఇన్స్పెక్టర్‌సురేష్ రెడ్డి, మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్ ప్రసాద్ కోరారు. రోడ్డు ప్రమాద బాధితులకు సహాయం సహకారాలు అందించిన వారికి ప్రభుత్వం నగదు బహుమతి కూడాఅందిస్తున్నదిగుర్తుచేశారు. రోడ్డుభద్రతావారోత్సవాల్లోభాగంగా ఇందులకు సంభందించి ప్రజలలో చైతన్యం నింపుటకు యం.వి.ఐ ప్రసాద్, ట్రాఫిక్ ఇన్స్పెక్టర్ సురేష్ రెడ్డి పోస్టర్ లను అతికిస్తూ ప్రజలకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# కడప జిల్లా ఆర్యవైశ్య ఉద్యోగుల సంక్షేమ చైర్మన్‌గా సాదు వెంకటేశ్వర్లు



**పోరుమామిళ్ల మేజర్‌న్యూస్:** పులివెందులలో వాసవి కళ్యాణ మండపం నందు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఆర్య వైశ్య ప్రముఖులు గుబ్బ చంద్ర శేఖర్ గారి ఆధ్వర్యంలో కడప జిల్లా ఆర్య వైశ్య ఉద్యోగుల సంక్షేమ చైర్మన్‌గా సాదు వెంకటేశ్వర్లు ప్రమాణ స్వీకారం చేశారు. అలాగే ఉపాధ్యక్షులుగా పోరుమామిళ్ల పట్టణానికి చెందిన గాజులపల్లి శ్రీనివాసులు, పెసల నరసింహులు, మాలేపాటి సత్య నారాయణ, మంజునాథ సుధాకర్ ప్రమాణ స్వీకారం చేశారు. ఈ కార్యక్రమం నకు కడప పార్లమెంట్ సభ్యులు వైఎస్ అవినాష్ రెడ్డి,ఆంధ్రప్రదేశ్‌రాష్ట్రఆర్య వైశ్య కార్పొరేషన్ చైర్మన్ కుప్పం ప్రసాద్ ,నెల్లూరు అర్బన్ డెవలప్మెంట్ కార్పొరేషన్ చైర్మన్ ముక్కల ద్వారకానాథ్ , రాష్ట్ర ఆర్య వైశ్య ప్రముఖులు,జిల్లాఆర్యవైశ్యఅధ్యక్షులుహాజరుఅయ్యారు. జిల్లా అధ్యక్షులుగా ,ఉపాధ్యక్షులుగా ఎన్నికైన మిత్రులందరికీ పోరుమామిళ్ల ఆర్య వైశ్యులు, ఆర్య వైశ్య మండల అధ్యక్షులు కొప్పరపు ప్రసాద్ హర్షం వ్యక్తం చేశారు.

# సైకిల్ గుర్తుకు ఓటు వేద్దాం చంద్రబాబును సీఎం చేద్దాం



**యర్రగుంట్ల మేజర్‌న్యూస్ :** మండలంలోని చిన్న దండ్లూరు గ్రామపంచాయతీ పరిధిలోని పాత గోపులాపురం కొత్త గోపులాపురం మేకల బాలయ్య పల్లె గ్రామ లల్లో మంగళవారం బాబు షూరిటీ భవిష్యత్తు గ్యారంటీ కార్యక్రమం నిర్వహించిన జమ్మలమడుగు తెలుగుదేశం పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి భూపేష్ సుబ్బరామిరెడ్డి భార్య జ్యోతమ్మ, తల్లి సరస్వతమ్మ. ముందుగా గ్రామంలో సుబ్రహ్మణ్యేశ్వర స్వామి దేవాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి, భూపేష్ భార్య జ్యోతమ్మ మాట్లాడుతూ అబద్ధపు హామీలతో అధికారంలోకి వచ్చిన జగన్ మోహన్ రెడ్డి పేద మధ్యతరగతి వారిని నిరుద్యోగులను తీవ్ర ఇబ్బందిపాలు చేశారన్నారు. ఇంటి పన్ను, కరెంటు చార్జీలు, బస్సుచార్జీలు పెంచారన్నారు. స్టీల్ ఫ్యాక్టరీ,కట్టకుండా నిరుద్యోగులకు మోసం చేశారన్నారు. శనగ రైతులకు కనీసం మద్దతు ధర 6500ఇవ్వకుండా మోసం చేసారన్నారు. సైకిల్ గుర్తుకు ఓటు వేసి చంద్రబాబు ని ముఖ్యమంత్రిగా తన భర్త భూపేష్ రెడ్డిని ఎమ్మెల్యేగా గాలిపించాలని కోరారు. ఈ కార్యక్రమం లో సుధాకర్ రెడ్డి, నల్లపురెడ్డి, రామచంద్ర రెడ్డి, సుబ్బారెడ్డి, శ్రీనివాసరెడ్డి, వెంకటసుబ్బారెడ్డి, పవన్ కుమార్ రెడ్డి, ఎరుకలయ్య, పెద్ద ఏరకులయ్య, రామ కృష్ణారెడ్డి, గోపాల్,లక్ష్మీనారాయణ రెడ్డి,వెం కట్రా ంరెడ్డి,భాస్కర్ రెడ్డి, వెంక టేష్,మురళీమోహన్ రెడ్డి, గిడ్డయ్య, శంభుడు,దస్తగిరి. నాగేంద్ర.. కృష్ణారెడ్డి, మునిస్వామి,చిన్న వెంకటేష్, మండల తెలుగు దేశం పార్టీ నాయకులు, కార్య కర్తలు, చిన్న దండ్లూరు గ్రామపంచాయతీ పరిధి లోని మహిళలు కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు.

# సుగవాసి ప్రసాద్ బాబుని సన్మానించిన ఆర్యవైశ్య సంఘం నాయకులు

**రాయచోటి, మేజర్‌న్యూస్:** స్థానిక గాలివీడు రోడ్డులోని టిడిపి కార్యాలయంలో రాజంపేట నియోజకవర్గం ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు టి.పాలప్రకాష్, ఆ సంఘం సభ్యులు మంగళవారం రాజంపేట తెలుగుదేశం పార్టీ పార్లమెంట్ అభ్యర్థి సుగవాసి బాలసుబ్రమణ్యం ను మర్యాదపూర్వకంగా కలవడానికి వచ్చిన సందర్భంగా



టిడిపి నేత ప్రసాద్ బాబుని సన్మానించిన దృశ్యం

వారుటీటీడీపాలకమండలిమాజీ సభ్యులు, రాయచోటి నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ నాయకులు సుగవాసి ప్రసాద్ బాబుని మర్యాదపూర్వకంగా కలిసిసన్మానించారు. ఈ సందర్భంగా వారు త్వరలో జరగనున్న సార్వత్రిక ఎన్నికలపై చర్చించారు. ఈకార్యక్రమంలోఅధ్యక్షులుఏ. లక్ష్మీనారాయణ, ఎస్.శ్రీనివాసులు,టి.రమేష్‌తదితరులు పాల్గొన్నారు.

# వ్యవస్థలో సంపూర్ణ మార్పు రావాలి అంటే దిశ చట్టాన్ని సద్వినియోగం చేసుకోవాలి

**బద్వేల్ మేజర్. న్యూస్ :** బిజముల వీరారెడ్డి డిగ్రీ కళాశాల జాతీయ సేవా పథకం 1వయూనిట్ తరపున దత్తత గ్రామమైన చిన్నకేశంపల్లెలో స్పెషల్ క్యాంపులో ఆరవ రోజు దిశ చట్టంపై అవగాహన సదస్సును యూనిట్ సమన్వయకర్త డాక్టర్ ఎమ్. దొరస్వామి నాయక్ ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగింది. బద్వేలు పట్టణ సబ్ ఇన్స్పెక్టర్ ఆఫ్ పోలీస్ ఎమ్.సత్యనారాయణ మాట్లాడుతూ మహిళలపై, చిన్న పిల్లలపై లైంగిక వేధింపులకు పాల్పడిన వ్యక్తులకు 21 రోజులు లోపల ఇండియన్ పీనల్ కోడ్ ఆధారంగా శిక్షను అమలు చేస్తారని తెలిపారు. ఫోక్సో చట్టం ఆధారంగాచిన్నపిల్లలపైలైంగిక వేధింపులకు పాల్పడితే వెంటనే చర్యలు తీసుకుంటారని, ఎవరైనా విద్యార్థినులపై ఈవ్ టీజింగ్ పాల్పడిన, మహిళలపై సామాజిక మాధ్య మాలలో కామెంట్లు పెట్టిన, వేధింపులకు గురిచేసిన సంబ ంధిత వ్యక్తి పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేయగానే వారిపై కఠిన చర్యలు తీసుకుంటారని తెలిపారు. కాబట్టి దిశా చట్టాన్ని సద్వినియోగం చేసుకోవాలని తెలియజేశారు. ఈ సమావేశంలోపాఠశాలప్రధానో పాధ్యాయులు ఉమాకాంత్ , కళాశాల అధ్యా పకులు పి.హరిహర నాథ రెడ్డి,జీవి రాఘవ రెడ్డి, పాఠశాల




ఆంగ్ల భాష ఉపాధ్యాయులు వెంకట సుబ్బయ్య, యుటిఎఫ్‌జిల్లా అధ్యక్షులు విజయ్ కుమార్,అధ్యాపకులు జి. శ్రీనివాసులు, సి.హెచ్ .ఈశ్వరయ్య, ఇ.మహేశ్,జి.ఈశ్వరయ్యఇతర అధ్యా పక, అధ్యాపకే తర సిబ్బంది,విద్యార్థిని, విద్యార్థులు, వాలం టీర్లు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

# అయ్యా మాకు వేతనాలు ఇవ్వండి

## – వేతనాలపై రెండో రోజు కొనసాగిన ధర్నా



**యర్రగుంట్ల మేజర్‌న్యూస్ :** జనవరి నెల వేతనాలను ఫిబ్రవరి ఆరో తేదీ వచ్చిన చెల్లించకపోవడముతో ఎం.వి.ఆర్ ఆర్టీపీపీ లోని అన్ని యూనియన్స్ అసోసియేషన్స్ ఆధ్వర్యములో ఉద్యోగులు ఆర్టీపీపీ పవర్ గేటు వద్ద ఉదయము 9 గంటల నుండి 10 గంటల వరకు రెండో రోజు ధర్నా నిర్వహించారు. ఈ సందర్భముగా యూనియన్ నాయకులు మాట్లా డుతూ వేతనాలకై ఉద్యోగులు ధర్నాలు చేస్తున్న యజమాన్యము లో చీమ కుట్టినతైనా స్పందన లేదన్నారు. ఉన్న పుడు ఇస్తాం మా ఇష్టం అన్నట్లుగా యాజమాన్యం వ్యవ హరిస్తోందని ఆరోపించారు . ఉద్యోగులు వేతనా లకై ఆందోళన చేస్తుండడం పట్ల యాజమాన్యం సిగ్గు పడాలన్నారు. నెలవేతనంఆలస్యమైతే ఉద్యో గుల చాలఇబ్బంద్దులుపడతారన్నారు. ఇలాంటి సమస్యల తో ఉద్యోగులు విధి నిర్వహణ మీద దృష్టి సరిగా పెట్టలేరనియజమాన్యముగుర్తించాలన్నారు. వేతనాల కొరకు ఉద్యమాలు చేయాల్సిన పరిస్థితినికల్పించడందారుణమన్నారు. వేతనాలు సకాలములో రాకపోవడముతో అందరితో ఉద్యో గులు మాటలు , అవమానాలు పడాల్సి వస్తోందని ఆవేదన వ్యక్తం చేసారు. బ్యాంకులో వివిధ లోన్స్ తీసుకొన్నవారికీ, వడ్డీలుజరిమానాలు పడుతున్నా యని దానికి ఎవరుభాద్యులనిఅన్నారు. ఇలాంటి పరిస్థితి విద్యుత్ ఉద్యోగులుఎప్పుడూచూడలేదనిఅన్నారు. జీతాలు ఇచ్చేవరకు ధర్నాలు కొనసాగిస్తామని అన్నారు.

# పేదలు ఆర్థికంగా ఎదగాలంటే మళ్లీ ముఖ్యమంత్రిగా జగన్ రావాలి

## సంక్షేమ సారథికి అండగా నిలుద్దాం – మున్సిపల్ ఇంచార్జ్ వైయస్ మనోహర్ రెడ్డి



**పులివెందుల మేజర్‌న్యూస్ :** పేద ప్రజలు ఆర్థికంగా ఎదగాలి అంటే మళ్లీ ముఖ్యమంత్రిగా జగన్ రెడ్డి రావాలి అని, సంక్షేమ సారథికి ప్రతి ఒక్కరూ అండగా నిలవాలని పులివెందుల మున్సిపల్ ఇంచార్జ్ వైయస్ మనోహర్ రెడ్డి పేర్కొన్నారు. మంగళవారం పులివెందుల మునిసిపాలిటీ పరిధి లోని స్థానిక ఉలిమెళ్ళ సచివాలయ పరిధిలోని ఉలిమెళ్ళ గ్రామం తదితర, మరియు చిన్న కొండారెడ్డి కాలనీ పిడబ్ల్యుడి, ప్రాంతాల్లో గడప గడప కు మన ప్రభుత్వం కార్యక్రమం మునిసిపల్ ఇంఛార్జి వైఎస్ మనోహర్ రెడ్డి ఆధ్వర్యం లో నిర్వహించారు. ఈ కార్యక్రమాల్లో భాగంగా ముందుగా వైయస్ మనోహర్ రెడ్డికి ప్రజలు ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా వైయస్ మనోహర్ రెడ్డి మాట్లాడుతూ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి గత ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలతో పాటు మరిన్ని సంక్షేమ పథకాలు అందించారని, రాబోవు ఎన్నికలలో ప్రతి ఒక్క కార్యకర్త నాయకులు అండగా నిలవాల్సిన అవసరం ఎంతైనా ఉన్నదని, ప్రజలకు వైఎస్ఆర్సిపి ప్రభుత్వంలో మంచి జరిగి ఉంటే మళ్లీ జగన్మోహన్ రెడ్డి నీ అత్యధిక మెజారిటీతో గెలిపించి ముఖ్యమంత్రిగా నిలబెడితే ప్రజలకు మరిన్ని సంక్షేమ పథకాలను అమలు పరుస్తారని తెలిపారు. ఈ కార్యక్రమంలో వైస్ చైర్మన్ హఫీజ్, మున్సిపల్ కమిషనర్ రమణారెడ్డి, కౌన్సిలర్ కోడి రమణ, జె సి ఎస్ ఇంచార్జ్‌పార్నపల్లి కిషోర్, చంద్రమౌళి, పురుషోత్తం డేనియల్,కోఆప్షన్ చంద్రమౌళి, వైకాపానాయకులు శ్రీనివాసరెడ్డి,శ్రీరామరెడ్డి,బ్యాటరీ ప్రసాద్, ఉలిమేళ్ల గ్రామ నాయకులు, సిద్దయ్య నాగరాజు, సంపత్, రాజేష్, రవి,సుభాష్, కాలనీ రవి, వాలంటీర్స్, సచివాలయం సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



# జనసైనికుల ఆత్మీయ సమావేశం...



సమావేశంలో మాట్లాడుతున్న సాయినాథ్

**ములకలచెరువు, మేజర్ న్యూస్ :** ములకలచెరువు మండలం కదిరినాథునికోట గ్రామం గొడ్డవులకోట సమీపంలో ఉన్న మల్లెం ఫార్మ్ హౌస్ వద్ద మంగళవారం తంబళ్లపల్లె నియోజకవర్గ జనసైనికుల ఆత్మీయ సమావేశం నియోజకవర్గ జనసేన ఇంచార్జ్(పి ఓ సి) పోతుల సాయి నాథ్ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా పోతుల సాయినాథ్ మాట్లాడుతూ జనసేనపార్టీ ఎన్నికల గుర్తు గాజుగ్లాసు అని అదే విధంగా పవన్ కళ్యాణ్ నాయకత్వం ఆయన ఆశయ సిద్ధాంత్తాలను ప్రతి ఇంటి గడప వద్దకు తీసుకెళ్ళి ప్రజలందరికీ అవగాహన కల్పిస్తూ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రజా పరిపాలన సంక్షేమ అభివృద్ధి పనులు భావితరాల భవిష్యత్తు కోసం అతి త్వరలో రాబోయే సార్వత్రిక ఎన్నికలలో జనసేన, తెలుగుదేశం ఉమ్మడి సంకీర్ణ ప్రభుత్వం ఏర్పాటు దిశగా మీ వంతు మద్దతు తూచా తప్పకుండా తెలియజేయాలన్నారు. నియోజకవర్గంలో ఏ ఒక్క జనసేన నాయకులకు కష్టం వచ్చినా నేను ముందు ఉంటాను అని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉమ్మడి చిత్తూరు జిల్లా లీగల్సెల్ అమర్ నారాయణ, జాయింట్ సెక్రెటరీ షాకీర్ , పెద్దమండ్యం మండల అధ్యక్షులు శంకర, పిటిఎం మండల అధ్యక్షులు శంకర ,కురబలకోట మండల అధ్యక్షులు దామోదర్ నియోజకవర్గ నాయకులు జనసైనికులు తదితరులు పాల్గొన్నారు.

# ఆహార సంరక్షణ పై విద్యార్థులకు అవగాహన...




**ములకలచెరువు, మేజర్‌న్యూస్ :** ములకలచెరువు మండలంలోని స్థానిక కస్తూరిబావిద్యాలయవిద్యార్థులకు మంగళవారం పాఠశాల ప్రధానోపాధ్యా యులు ఎస్. శిల్ప ఒకేషనల్ కోఆర్డినేటర్ శ్రీనివాసులు, ట్రైనర్‌నీరజ ఆహార సంరక్షణపై విద్యార్థులకు అవగాహన కార్యక్రమం నిర్వ హించారు. ఈ అవగాహన కార్యక్రమంలో నైపుణ్యం కలిగిన విద్యార్థులకు మంచి అవకాశం ఉందని ఒకేషనల్ ప్రొఫెసర్ తెలిపారు. కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు శారద, హసీనా విద్యార్థులు పాల్గొన్నారు.

# వైవియూలో శాసనాలు,తాళపత్రాలపై సదస్సు



**కడప మేజర్ న్యూస్ :** ఆంధ్రప్రదేశ్ అధికార భాషా సంఘం , యోగి వేమన విశ్వవిద్యాలయం సంయుక్త ఆధ్వర్యంలో తెలుగు తాళపత్రాలు, శాసనాలపై ఒకరోజు సదస్సున నిర్వహించాలనీ ఆంధ్రప్రదేశ్ అధికార భాషా సంఘం అధ్యక్షులు పి విజయబాబు గారి ఆదేశాల మేరకు అధికార భాషా సంఘం రాష్ట్ర సభ్యులు డాక్టర్ తవ్వా వెంకటయ్య యోగి వేమన విశ్వవిద్యాలయం ఉపకులపతి ఆచార్య చింత సుధాకర్ గారిని కోరారు. ఇప్పటికే ఆంధ్రప్రదేశ్ లోని ఆంధ్ర విశ్వవిద్యాలయం, నాగార్జున విశ్వవిద్యాలయాల ఆధ్వర్యంలో పలు సాహితీ సదస్సులు సమావేశాలు చురుగ్గా జరిగాయి. ఇదే క్రమంలో రాయలసీమకు చెందిన అందునా ముఖ్యమంత్రి ప్రాతినిధ్యం వహిస్తున్న జిల్లా కావడం చేత యోగి వేమన విశ్వవిద్యాలయం ప్రాధాన్యత సంతరించుకున్నది. వైయస్సార్ జిల్లా శాసనాలు, తాళపత్రాలకు ప్రసిద్ధి కావడం వల్ల తెలుగు శాసనాలు తాళపత్రలపైన సదస్సు కు యోగి వేమన విశ్వవిద్యాలయాన్ని కేంద్రంగా ఎన్నుకోవడం జరిగిందని అధికార భాష సంఘం రాష్ట్ర సభ్యులు డా. తవ్వా వెంకటయ్య పేర్కొన్నారు. దీనిపై స్పందించిన ఉపకులపతి ఆచార్య చింతా సుధాకర్ గారు అధికార భాషా సంఘం యోగి వేమన విశ్వవిద్యాలయం సంయుక్త ఆధ్వర్యంలో శాసనాలు, తాళపత్రాలపై విశ్వ విద్యాలయంలో ఒకరోజు సదస్సు నిర్వహించడం ముదావహం అని అందుకు తమ సంపూర్ణ సహకారం ఉంటుందని తెలియజేశారు. యోగి వేమన విశ్వవిద్యాలయం కుల సచివులు ఆచార్య వై.పి వెంకటసుబ్బయ్య తమసంపూర్ణ సహాయ సహకారాలతో సదస్సు నిర్వహిస్తామని హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా యోగి వేమన విశ్వ విద్యాలయం పాలకమండలి సభ్యులు ఆచార్య మూల మల్లికార్జున రెడ్డి మాట్లాడుతూ కడప జిల్లా శాసనాలకు తాళపత్రాలకు కానాచి కావడం వల్ల శాసనాలు తాళపత్రాలపై యోగి వేమన విశ్వవిద్యాలయంలో సదస్సునిర్వహిస్తే సముచితంగా ఉంటుందన్నారు..

# ప్రజలందరి క్షేమం కోరుతూ తిరుమలకు పాదయాత్ర



**ప్రొద్దుటూరు, మేజర్‌న్యూస్:** ప్రజలందరి క్షేమం కోరుతూ ప్రొద్దుటూరు నుండి తిరుమలకు మంగళవారం స్థానిక టిటిడి కళ్యాణమండపం నందు మాజీ ఎమ్మెల్యే నంద్యాల వరదరాజుల రెడ్డి ఆశీస్సులతో వంగల నారాయణ రెడ్డి ఆధ్వర్యంలో సుమారు 400 మందితో 3 వసారి నిర్వహిస్తున్న ఈపాదయాత్రనిమాజీఎమ్మెల్యేనంద్యాల వరదరాజులరెడ్డి ప్రారంభించారు. వంగల నారాయణ రెడ్డి చేస్తున్న పాదయాత్ర ప్రజా ప్రయోజనం కోసమే అని కొనియాడారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీలు నంద్యాల రాఘవరెడ్డి, లక్ష్మీపేట గురివి రెడ్డి, మాజీ జెడ్పీటీసీ తోట మహేశ్వరరెడ్డి, మాజీ మున్సిపల్ చైర్మన్ ఆసం రఘురామిరెడ్డి, తెదేపా జిల్లా పార్లమెంట్ సెక్రెటరీ సిద్దారెడ్డి నాగముని రెడ్డి, తెదేపా పట్టణ మాజీ అధ్యక్షుడు ఘంటసాల వెంకటేశ్వర్లు, స్వామీ వారి భక్తులు, ప్రజలు, మాజీ కౌన్సిలర్లు,మాజీసర్పంచ్లు,నాయకులు, కార్యకర్తలు, శ్రేయోభి లాషులు తదితరులు పాల్గొన్నారు.

# ఆహారపు అలవాట్ల వల్ల జరిగే ప్రయోజనాల గురించి విద్యార్థులకు అవగాహన



**పులివెందుల అర్బన్ మేజర్‌న్యూస్:** పులివెందుల పట్టణ పరిధిలోని నారాయణ పాఠశాల నందు ఘనంగా మాస్టర్ చెఫ్ నారాయణ కార్యక్రమాన్ని నిర్వహించారు, ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఏటీఎం చెన్నకేశవ రాజు పాల్గొని కార్యక్రమాన్ని ప్రారంభించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ మన దేశంలోని వివిధ రాష్ట్రాల్లో ఆ రాష్ట్రం యెక్క ఆహారపుఅలవాట్లు వుంటాయని ,ఈ ఆహారపుఅలవాట్ల వల్ల జరిగే ప్రయోజనాల గురించి విద్యార్థులకు వివరించారు, అనంతరం విద్యార్థులు తయారు చేసిన వివిధ రాష్ట్రాలకు సంబంధించిన వంటకాలు ప్రదర్శించారు వంటలు రుచి చూసి మొదటి, ద్వితీయ, తృతీయ బహుమతులు అందజేశారు, ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్ ఎల్ సునీతా రెడ్డి ,కో-ఆర్డినేటర్ జరుషా , వైస్ ప్రిన్సిపాల్‌అంజనాదేవి,ఉపాధ్యాయులు,విద్యార్థులు తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# వృత్తి నైపుణ్య కోర్సులతో విద్యార్థుల భవిష్యత్తుకు బాట

**పులివెందుల మేజర్‌న్యూస్ :** పులివెందుల పట్టణంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాల మెయిన్ అహోబిలాపురం విద్యార్థిని విద్యార్థులు ఒకేషనల్ ఎడ్యుకేషన్‌లో భాగంగా ఇండస్ట్రియల్ ఫీల్డ్ విజిట్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఇందులో భాగంగా మంగళవారం పులివెందుల నందుగల వేషనల్ అకాడమీ ఆఫ్ కన్స్ట్రక్షన్ ఎన్ఏసిని సందర్శించారు. ఎలక్ట్రానిక్ట్ మరియు కంప్యూటర్ కోర్సులను అభ్యసించడం ద్వారా భవిష్యత్తులో విద్యార్థులకు కలిగే ప్రయోజనాలను అవగాహన కల్పించడం జరిగింది. ప్రభుత్వ ఉన్నత పాఠశాల ప్రధాన ఉపాధ్యాయులు బీ శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ ఒకేషనల్ విద్య ద్వారా విద్యార్థులకు ఉన్నత ఉద్యోగ ఉపాధి అవకాశాలు త్వరగా లభిస్తాయని అన్నారు. ఈ కార్యక్రమంలో వృత్తి విద్య ఉపాధ్యాయులు కె. శ్రీనివాసులు జి. ఆనందకుమార్ పాఠశాల ఉపాధ్యాయులు రామ గంగి రెడ్డి, రామ నాథ రెడ్డి విద్యార్థిని విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.




# ఎన్నికల నిర్వహణకు ప్రత్యేక కార్యాచరణ

## - మదనపల్లి ఆర్డీవో హరిప్రసాద్ వెల్లడి



**మదనపల్లె,మేజర్ న్యూస్ :** మరికొద్ది రోజుల్లో జరుగబోవు శాసనసభ ఎన్నికల నిర్వహణకు ప్రత్యేక కార్యాచరణ రూపొందిస్తున్నట్లు మదనపల్లి ఆర్డీవో హరిప్రసాద్ పేర్కొన్నారు.మంగళవారం మునిసిపల్ కమిషనర్ ప్రమీల, తహసీల్దార్ రమాదేవిలతో కలిసి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల,మహిళా డిగ్రీ కళాశాలలోని స్ట్రాంగ్ రూములు,పోలింగ్ కేంద్రాలని ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా ఆర్డీవో హరిప్రసాద్ మాట్లాడుతూ మరో కొద్ది రోజుల్లో ఏపీలో శాసనసభ,లోక్ సభ ఎన్నికలు జరగనున్నాయని,ఇందుకు కేంద్ర ఎన్నికల సంఘం నుండి ఏ క్షణానైనా నోటిఫికేషన్ విడుదలయ్యే అవకాశం ఉందన్నారు.దీనిని దృష్టిలో ఉంచుకొని అధికారులు ఇప్పటి నుంచే ఎన్నికల నిర్వహణకు సమాయత్తం కావాలన్నారు.ముఖ్యంగా పోలింగ్ కేంద్రాల వద్ద క్యూలైన్లు,భారీ కేడ్ల ఏర్పాటు,ఓటర్లకు మౌలిక సదుపాయాల కల్పనకు తీసుకోవాల్సిన చర్యలపై అధికారులకు సూచించారు.ఏదిఏమైనప్పటికీ ఎటువంటి అవాంఛనీయ సంఘటన చోటుచేసుకోకుండా,ప్రశాంతవంతమైన వాతావరణంలో ఎన్నికలు నిర్వహించేందుకు చర్యలు తీసుకుంటామన్నారు. ఈ కార్యక్రమంలో ఎంఈఓ ప్రభాకర్ రెడ్డి,జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు సుబ్బారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# గర్భిణిలకు పోషకాహారాన్ని అందించాలి

## కౌన్సిలర్ లక్ష్మీ ప్రసన్న



**పులివెందుల రురల్ మేజర్ న్యూస్ :** గర్భవతులు బాలింతలు చిన్నారులకు తప్పనిసరిగా అంగన్వాడి కేంద్రాల ద్వారా సంపూర్ణ పోషకాహారాన్ని అందించాలని 26వ వార్డు కౌన్సిలర్ లక్ష్మీ ప్రసన్న అంగన్వాడి సిబ్బందికి సూచనలు సలహాలు అందించారు. వాటిలో భాగంగా మంగళవారం నగరగుట్ట వన్ అంగన్వాడి సెంటర్లో గర్భవతులకు ప్రభుత్వం అందిస్తున్నటువంటి పోషకాహారాలు వస్తువులను పరిశీలించి గర్భవతులకు అందజేశారు. అనంతరం వారు మాట్లాడుతూ ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా గర్భవతులకు చిన్న పిల్లలకు పోషకాహార వస్తువులను మెనూ ప్రకారం అందరికీ అందే విధంగా చర్యలు చేపట్టాలని, ఐదు సంవత్సరాలు నిండినటువంటి పిల్లలను అంగన్వాడి సెంటర్లకు పిలుచుకొని వచ్చే విధంగా ఆయాలు టీచర్లు శ్రద్ధ చూపాలని, ప్రభుత్వ లక్ష్యాలు నెరవేరే విధంగా ప్రతి ఒక్కరు బాధ్యతారహితంగా ప్రవర్తించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడీ సిబ్బంది మహిళ పోలీస్ సిబ్బంది సచివాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# బద్వేలు రూరల్ ఎస్ఐని కలిసిన బి.సి సంఘం నాయకులు

**బద్వేల్ మేజర్‌న్యూస్ :** బద్వేలు రూరల్ పోలీస్ సబ్ ఇన్స్పెక్టర్‌ను జాతీయ బి.సి సంక్షేమ సంఘం రాష్ట్ర ప్రచార కార్యదర్శి బద్వేలు గురుమూర్తి,కడప జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ యు.రమణ యాదవ్ డి.వై.యఫ్.ఐ బద్వేలు పట్టణ కార్యదర్శిజి.నాగార్జున,జాతీయబి.సిసంక్షేమసంఘం నియోజకవర్గ నాయకులు కుంభగిరిరాజగోపాలయ్య, బద్వేలు చిన్నబాలయ్య, రాజశేఖర్ యాదవ్ గౌరవ పూర్వకంగా కలిసి దుశ్శాలువా పూలమాలతో సత్కరించారు. గురుమూర్తి మాట్లాడుతూ గ్రామాల్లో బి.సి ల పైన దాడులు, కులవివక్ష, అత్యాచారాలు జరుగకుండాముందు జాగ్రత్త చర్యలు తీసుకుని రక్షణ కల్పించాలని కోరారు.



# అభివృద్ధి అంశాలపై ఎమ్మెల్సీ సీఎంకు వినతి



**ప్రొద్దుటూరు, మేజర్‌న్యూస్:** అసెంబ్లీ బడ్జెట్ సమావేశాలలో భాగంగా రెండవరోజుఎమ్మెల్సీ ఆర్. రమేష్ యాదవ్ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డిని కలిసి పలు అభివృద్ధి అంశాలపై వినతి పత్రాలను సమర్పించారు.వినతి పత్రాలు పరిశీ లించినసీఎం సానుకూలంగా స్పందించారు.

# విలేఖరులు కావలెను

17 సంవత్సరాలుగా వెలువడుతున్న ప్రముఖ తెలుగు దినపత్రికలో పనిచేయడానికి మండల, నియోజకవర్గ, జిల్లా స్థాయిలో విలేఖరి, ఆర్.సి. ఇన్‌చార్జి, స్టాఫ్ రిపోర్టర్‌గా పని చేయడానికి వెంటనే దరఖాస్తు చేసుకోండి.

**కడప జిల్లా**
**కడప నియోజకవర్గంలో**
కడప సిటీ, క్రైం
టౌన్, అర్బన్
**జమ్మలమడుగు నియోజకవర్గంలో**
జమ్మలమడుగు అర్బన్,
మైలవరం,
పెద్దముడియం

**ప్రొద్దుటూరు నియోజకవర్గంలో**
ప్రొద్దుటూరు రూరల్, అర్బన్
**మైదుకూరు నియోజకవర్గంలో**
చాపాడు, ఖాజీపేట,
బీ మఠం
**బద్వేలు నియోజకవర్గంలో**
బద్వేలు ఆర్సీ ఇన్‌చార్జ్
బద్వేలు టౌన్,అర్బన్

**అన్నమయ్య జిల్లా**
**రాయచోటిలో**
రాయచోటి క్రైం, సంబేపల్లి
**పీలేరు నియోజకవర్గంలో**
గుర్రంకొండ
**రాజంపేట నియోజకవర్గంలో**
ఒంటిమిట్ట, వీరబల్లి
ఓబులవారిపల్లి, పెనగలూరు

**మదనపల్లి నియోజకవర్గంలో**
మదనపల్లి రూరల్, అర్బన్, క్రైమ్,
రామసముద్రం,
**తంబళ్లపల్లె నియోజకవర్గంలో**
పిటియం,
కడప వైఎస్సార్, అన్నమయ్య జిల్లాలలో అన్ని కేంద్రాల్లో పని చేయడానికి ఆసక్తి కలిగిన అనుభవజ్ఞులైన వారు సంప్రదించ వచ్చును.

సూర్య

**యన్.ఆరీఫ్ అలి** రీజినల్ మేనేజర్
**ఇర్షాద్ బేగ్** బ్రాంచ్ మేనేజర్

సెల్ :
80740 10854
98854 04140
76720 42522

# అక్రమ మద్యం వ్యాపారులపై పోలీసుల కొరడా...



**వల్లూరు మేజర్ న్యూస్ :** త్వరలో జరగబోయే ఎన్నికలను దృష్టిలో ఉంచుకొని అక్రమ మద్యం విక్రయాలపై వల్లూరు సబ్ ఇన్స్పెక్టర్ వెంకటరమణ ప్రత్యేక దృష్టి సారించారు, ఇటీవల కాలంలో వల్లూరు మండల పరిధిలో అక్రమ మద్యం వ్యాపారులపై పోలీసులు కొరడా జూలిపిస్తున్నారు, ఈ క్రమంలో కడప తాడిపత్రి జాతీయ రహదారిపై పోలీసులు నిగా ఉంచారు, మంగళవారం తోలగం గాన పల్లి గొటూరు మధ్యలో ఉన్న హోటళ్ల సమీపాన అక్రమ మద్యం విక్రయాలు జరుగుతున్నట్లు గుర్తించారు, దీంతో దాడులు నిర్వహించి 40 అక్రమ మద్యం బాటిల్లను స్వాధీనం చేసుకొని ఒక వ్యక్తిని అదుపులోకి తీసుకొని కేసు నమోదు చేసినట్లు ఎస్సై తెలిపారు, అక్రమాలకు పాల్పడితే కఠిన చర్యలు తీసుకుంటామని అన్నారు..

# అసాంఘిక కార్యక్రమాలకు పాల్పడితే కఠిన చర్యలు తప్పవు

**ముద్దనూరు మేజర్‌న్యూస్ :** మండల కేంద్రం అయినా ముద్దనూరు లో ఫుట్ పెట్రోలింగ్ నిర్వహించి వాహనదారులకు, టౌన్‌లో ఉన్న దుకాణ దారులకు ట్రాఫిక్‌కుఅంతరాయంకలిగించకుండాఉండుటకుసూచనలు ఇవ్వడం జరిగిందనిసిఐ దస్తగిరితెలిపారు.రాబోవు ఎన్నికల సందర్భంగా ప్రజలు తమ ఓటు హక్కునుప్రశాంతవాతావరణంలోవినియోగించుకోవాలనిఅందుకుతగిన కృషి చేసిప్రజలకుఎల్లవేళలాఅందుబాటులోవుంటామని,ఎన్నికలసందర్భంగా ఏదైనాగొడవలకుపాల్పడినవారిపైకఠినచర్యలుతీసుకొనబడునని హెచ్చరించారు .



# మర్యాద పూర్వకంగా సిఐని కలిసిన జడ్పీటీసీ రత్నమ్మ.



**రైల్వే కోడూరు మేజర్‌న్యూస్:** రైల్వే కోడూరు పట్టణంలో నూతనంగా ఇటీవల బాధ్యతలు చేపట్టిన శుభ తరుణంలో నూతన సర్కిల్ ఇన్స్పెక్టర్ టి బాబుని మర్యాదపూర్వకంగా కలిసి, శాలువాతో,పూల బుకేతో జడ్పిటిసి పాలింకోట రత్నమ్మ సన్మానించారు.ఆయనతో మా ఏరియాకు రావడం మాకెంతో ఆనందదాయకంగా ఉందని అన్నారు.అలాగే పలు విషయాలు గురించి ఆయనతోచర్చించారు.కార్యక్రమంలో వైసీపీ గిరిజన నాయకులు పాలెంకోట చంద్ర, మనోహర్ వైసీపీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# ఎపి ఎండిసి చైర్ పర్సన్ షమీమ్ అస్లాంకు ఘన సన్మానం

– హాజరైన పలువురు కౌన్సిలర్లు,వైసీపీ నాయకులు



**మదనపల్లె,మేజర్‌న్యూస్** : ఎపి ఎండిసి చైర్ పర్సన్‌గా రెండవసారి నియమితులైన షమీమ్ అస్లాం వైసిపి పార్టీ వీర విధేయురాలని మున్సిపల్ వైస్ చైర్మన్లు జింక వెంకట చలపతి,నూర్ అజాం,మున్సిపల్ కౌన్సిలర్లు కొనియాడారు.మంగళవారం సాయంత్రం ఎపిఎండిసి చైర్ పర్సన్ షమీమ్ అస్లాం స్వగృహంలో మున్సిపల్ కౌన్సిలర్లు,వైసిపి నాయకులు ఘనంగా సన్మానించారు.ఈ సందర్భంగా షమీమ్ అస్లమ్ సేవలను కొనియాడారు. అనంతరం ఎపి ఎండిసి చైర్ పర్సన్ షమీమ్ అస్లాం మాట్లాడుతూ తన మీద నమ్మకంతో రెండవసారి ఎపిఎండిసి చైర్ పర్సన్ గా నియమించడానికి సహకారం అందించిన సిఎం జగన్మోహన్ రెడ్డి,మంత్రి పెద్దిరెడ్డి రామ చంద్రారెడ్డి,రాజంపేట పార్లమెంటు సభ్యులు పివి మిథున్ రెడ్డిలకు కృతజ్ఞతలు తెలిపారు. రాబోయే ఎన్నికలలో వైసిపి గెలుపుకు అందరూ కలిసి పని చేసి మళ్ళీ ముఖ్యమంత్రిగా జగన్మోహన్ రెడ్డిని గెలిపించుకుంటామని ప్రకటించారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్లు జింక వెంకట చలపతి,నూర్ అజామ్,కౌన్సిలర్లు ఖాజా,రఫీ,శ్రీనివాసులు,ఈశ్వర్ నాయక్, రాజేష్,20వ వార్డు ఇంచార్జ్ వినూథా బాయ్,సుధాకర్,బాలగంగాధర్ రెడ్డి,భాను,యూత్ నాయకులు చరణ్,రవి తదితరులు పాల్గొన్నారు.

## సూర్య పాఠకులకు విజ్ఞప్తి

సూర్య పత్రికకు ప్రజలే మార్గదర్శకులు. నేటి దినపత్రిక సూర్యలో ప్రచురితమయ్యే కథనాలు, వార్తలు మీకు నచ్చిన, నచ్చని అంశాలను ఎప్పటికప్పుడు మా దృష్టికి తీసుకువస్తే మేము వార్తలను మరింత ఆసక్తికరంగా తీర్చిదిద్దడానికి వీలవుతుంది.

9885404140 ఫోన్ నెంబర్‌కు ప్రతి రోజూ ఉదయం 10 నుంచి సాయంత్రం 5 గంటల మధ్య మీ అభిప్రాయాలు తెలియజేయవచ్చు. మీరు చెప్పేది క్లుప్తంగా సూటిగా పద్ధతిగా వుండాలి. ఇప్పటికే చాలా మంది పంపుతున్న విమర్శలు, సూచనలు మాకు బాగా ఉపయోగప డుతున్నాయి. వారందరికీ కృతజ్ఞతలు.

అభిప్రాయాలు పంపదలిస్తే...
ప్రజా స్పందన, నేటి దినపత్రిక సూర్య
వైఎస్ఆర్ కడప, అన్నమయ్య జిల్లాలు
8074010854,9885404140
ఈ నెంబర్లకు సంప్రదించండి

# నామ మాత్రంగా సర్వ సభ్య సమావేశం

పలువురు గైర్హాజరు అసహనం వ్యక్తం చేసిన ఎంపిపి

**చెన్నూరు మేజర్‌న్యూస్ :** మండల పరిషత్ కార్యాలయంలో ఎంపిపి చీర్ల సురేష్ యాదవ్ అధ్యక్షతన మంగళవారం జరిగిన మండల సర్వసభ్య సమావేశం సాదా సీదాగా సాగింది.గ్రామీణ ప్రాంత ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలు,మౌలిక వసతులు, ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలు,తదితర అంశాలపై ప్రతి మూడు నెలలకోసారి నిర్వహించే ఎంపీడీఓ కార్యాలయంలో సర్వసభ్య సమావేశం నామమాత్రంగా సాగింది.పూర్తి స్థాయిలో ప్రజా ప్రతినిధులు రాక వచ్చిన వారితోనే సమావేశాన్ని తూ తూ మంత్రంగా నిర్వహించి చేతులు దులుపు కున్నారు. ప్రభుత్వ ఆదేశాల ప్రకారం మూడు నెలల కు ఒకసారి నిర్వహించాల్సిన సర్వసభ్య సమావేశానికి పూర్తి స్థాయిలో ప్రజా ప్రతినిధులు హాజరు కాకపో వడం పలువురిని విస్మయానికి గురి చేసింది.మండల సరసభ్య సమావేశానికి పూర్తి స్థాయిలో ప్రజా ప్రతినిధులు హాజరు కాకపోవడంతో ముగ్గురు మినహా ప్రజల సమస్యలను వివరించే వారు లేరని వచ్చామా వెళ్ళామా అన్నట్లు ఉందని షరా మామూలే గత మూడు నెలల కిందట, అంతకు ముందు జరిగిన సమావేశాలలో ఏమి మాట్లాడారో ఏమి చెప్పారో అదే చెప్పారు అని చర్చించుకున్నారు. కొన్నిశాఖలఅధికారులుసమావేశానికి గైర్హాజరు కావడంతోఎంపిపిఅసహనంవ్యక్తంచేశారు.ఈ కార్యక్రమంలో మండల ఉపాధ్యక్షుడు ఆర్ఎస్ రెడ్డి (చిన్న), రాష్ట్రఅటవీశాఖడైరెక్టర్‌రామనశ్రీలక్ష్మి,సొసైటీ సంఘం అధ్యక్షుడు అల్లి శ్రీరామమూర్తి,ఎంపీడీవో సుబ్రహ్మణ్య శర్మ, డిప్యూటీ తహసిల్దార్ వెంకటరమణ ,మండల స్థాయి అధికారులు ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.




# పెద్దమండ్యం ఎంపీడీవోగా వెంకటరమణయ్య బాధ్యతలు



**పెద్దమండ్యం,మేజర్‌న్యూస్ :** పెద్దమండ్యం మండల అభివృద్ధి అధికారిగా వెంకటరమణయ్య మంగళవారం బాధ్యతలు స్వీకరించారు.ఈయన ఎన్నికల నియమావళి లో భాగంగా బదిలీపై కడప జిల్లా పెద్దముడియం నుండి వచ్చినట్లు ఎంపీడీవో తెలిపారు.ఈ సందర్భంగా ఎంపీడీవో మాట్లాడుతూమండలఅభివృద్ధి కోసం తన శాయ శక్తుల కృషి చేస్తానని ఇందుకు ప్రజాప్రతినిధులు, అధికారులు సహకరించాలని కోరారు.

## భౌతిక కాయానికి నివాళులు అర్పించిన ధ్వజారెడ్డి



**రైల్వే కోడూరు మేజర్‌న్యూస్ :** రైల్వే కోడూరు మండలం ఓబనపల్లి పంచాయతీ అరుంధతి వాడలో వైసీపీ నాయకులు నగిరిపాటి నాగరాజ వాళ్ల పెద్దమ్మ కొడుకు అయినటువంటి నగిరిపాటి కృష్ణయ్య అకస్మాత్తుగా మరణించాడు. ఈ విషయం తెలుపగానే వారి స్వగ్రామమైన ఓబనపల్లికి పోయి ఉప మండలాధ్యక్షుడు రామిరెడ్డి ధ్వజా రెడ్డి పార్తిదేహానికి పూలమాల అర్పించారు. అనంతరం కుటుంబ సభ్యులను పరామర్శించి ఇరవై వేల రూపాయలు నగదును దహన సంస్కారాలుకి అందజేశారు. ఈ కార్యక్రమంలో రమణ రెడ్డి , కృష్ణారెడ్డి , డివి రమణ, శివాజీ వైసీపీ పార్టీ కార్యకర్తలు సీనియర్ నాయకులు పాల్గొన్నారు.

# డిగ్రీలో సింగిల్ మేజర్ సిస్టంపై అవగాహనతో రండి..

### బీటి కళాశాల అధ్యాపక బృందం



**ములకలచెరువు, మేజర్ న్యూస్ :** ములకలచెరువులోని కస్తూరిబా బాలికా పాఠశాల, ప్రభుత్వ జూనియర్ కళాశాల, మోడల్ స్కూల్, బురకాయలకోటలోని ఏ.పి. బాలికల రెసిడెన్షియల్ కాలేజీలోని సీనియర్ ఇంటర్ విద్యార్థులను కలుసుకొని సింగిల్ మేజర్ సిస్టంపై బీటీ ప్రభుత్వ డిగ్రీ కళాశాలకు చెందిన అధ్యాపకులు, ప్రభుత్వ అధ్యాపక సంఘం రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ మలిగి రాఘవరెడ్డి నేతృత్వంలో మదనపల్లె జోన్లోని జూనియర్ కళాశాలలు సందర్శిస్తూ నూతన జాతీయ విద్యా విధానం 2020 లో భాగంగా డిగ్రీలో వచ్చిన సింగిల్ మేజర్ సిస్టంపై అవగాహన కల్పించారు. ఇది వరకూ డిగ్రీలో త్రీ మేజర్ సిస్టం ఉండేదని ఇప్పుడది పీజీలో లాగా సింగిల్ మేజర్ సిస్టంగా మారిందని కాబట్టి సింగిల్ మేజర్ సిస్టంపై విద్యార్థులు ఇప్పుడే అవగాహనకు రావాలని, లేదంటే విద్యార్థులు డిగ్రీ అడ్మిషన్లప్పుడు గందరగోళానికి గురవుతారని వారు తెలిపారు. అందులో భాగంగా అలాగే మదనపల్లిలోనే బీటి కాలేజీ ప్రశస్తిని వివరించి చెప్పి అక్కడ ఉన్న సౌకర్యాలను తెలియజేసి విద్యార్థుల బి.టి. కళాశాలలో ప్రవేశాలు పొంది తమ బంగారు భవిష్యత్తుకు బాటలు పరుచుకోవాలని తెలిపారు. కార్యక్రమంలో బీటీ కాలేజీ వైస్ ప్రిన్సిపల్ డాక్టర్ దేరంగుల శ్రీనివాసులు,బురకాయలకోట ఏ.పి. బాలికల రెసిడెన్షియల్ కాలేజీ ప్రిన్సిపల్ సుభాషిణి, ములకలచెరువు కస్తూరిబా బాలికాల ప్రిన్సిపల్ శిల్ప, ములకలచెరువు ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రిన్సిపల్ అల్తాఫ్ భాను, మోడల్ స్కూల్ ప్రిన్సిపల్ కవిత, జడ్పీ హైస్కూల్ మ్యాస్ టీచర్ ప్రభాకర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## ప్రియురాలు మోసం చేసిందని యువకుడు ఆత్మహత్యాయత్నం



**మదనపల్లి క్రైమ్ మేజర్‌న్యూస్ :** ప్రియురాలు మోసం చేసిందని ఆమె ప్రియుడు వాస్మోల్ తాగి ఆత్మహత్యకు యత్నించిన ఘటన కురుబలకోట మండలంలో మంగళవారం ఉదయం జరి గింది. పోలీసుల వివరాల మేరకు.. అంగళ్లుకు చెందిన సాయికిశోర్ (26) అదే ఊరికి చెందిన ఓ యువతిని ప్రేమించాడు. ఆమెకు మరొకరితో పెళ్లి అయ్యింది. దీంతో తీవ్ర మనస్థాపం చెందిన ప్రియుడు పాయిజన్ తాగాడు. మదనపల్లె జిల్లా ఆసుపత్రిలో చేరాడు. పరీక్షించిన డాక్టర్లు మెరుగైన వైద్యం అందించడంతో ప్రాణాపాయం తప్పి కోలుకుంటూ ఉన్నాడు. కేసు దర్యాప్తులో ఉందని ముదివేడు పోలీసులు తెలిపారు.

# బహుజన రాజ్యాధికార సదస్సు సూపర్ సక్సెస్

### – బీఎస్పీ రాష్ట్ర ఉపాధ్యక్షులు బందెల గౌతమ్ కుమార్ హర్షం



**మదనపల్లె,మేజర్ న్యూస్ :** రాబోవు సార్వత్రిక ఎన్నికలలో మదనపల్లిలో బీఎస్పి గెలుపోటములు నిర్ణయిస్తుందని బిఎస్పి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఉపాధ్యక్షులు బందెల గౌతం కుమార్ పేర్కొన్నారు. బహుజన్ సమాజ్ పార్టీ మదనపల్లి కార్యాలయంలో మంగళవారం విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ ఈ నెల మూడో తేదీన మదనపల్లి పట్టణం లో జరిగిన బహుజన రాజ్యాధికార సదస్సుకు సహకరించి ఘన విజయం చేసిన ప్రతి ఒక్కరికి ధన్యవాదాలు తెలిపారు. అనుకున్న స్థాయి కంటే పెద్ద ఎత్తున సమావేశం జరిగినందుకు బహుజన్ సమాజ్ పార్టీ శ్రేణులు అంతా కూడా సంతోషం వ్యక్తం చేస్తున్నాయిని ప్రజలు స్వచ్ఛందంగా ఈ సమావేశానికి రావడం శుభసూచకమన్నారు. బహుజన సమాజ్ పార్టీ సభ విజయ వంతం కావడంపై హర్షం వ్యక్తం చేశారు. ఈ నేపథ్యంలో రానున్న సార్వత్రిక ఎన్నికలలో బహుజన సమాజ్ పార్టీయే మదనపల్లి నియోజకవర్గంలో గెలు పోటములను నిర్ణయిస్తుందని పేర్కొన్నారు. రాబోయే ఎన్నికలకు పార్టీ శ్రేణులు సన్నద్ధమవ్వాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో బిఎస్పీ నాయకులు రమణ, బాలాజీ, శీను, గంగాధర్, మహేష్, శివ, అరుణ్, అనిల్, ప్రసాద్ ,రెడ్డి మోహన్,మోహన,అశోక్,గంగరాజు,హరి తదితరులు పాల్గొన్నారు.

## నాటు సారా అమ్ముతున్న వ్యక్తి అరెస్ట్



**నిమ్మనపల్లి మేజర్‌న్యూస్ :** సారా అమ్ముతున్న వ్యక్తిని పోలీసులు అరెస్టు చేశారు. నిమ్మనపల్లె ఎస్ఐ లోకేష్ రెడ్డి వివరాల మేరకు.. వాయల్పాడు మండలం చింతపర్తి పంచాయతీ మేకలవారిపల్లికి చెందిన చిన్నరెడ్డెప్ప(33) నిమ్మనపల్లె మండలం రెడ్డివారిపల్లిలో స్థానికులకు సారా విక్రయిస్తున్నట్లు తెలిపారు. పక్కా సమాచారంతో చిన్నరెడ్డెప్పను అదుపులోకి తీసుకున్నారు. అతని వద్ద 15 లీటర్ల సారా సీజ్ చేశారు. కేసు నమోదు అనంతరం అరెస్ట్ చేశారు.

# దళిత మహిళ కుటుంబానికి అన్యాయం చేయడం తగునా..!

### – మాల మహానాడు నేషనల్ వర్కింగ్ ప్రెసిడెంట్ డాక్టర్ యమలా సుదర్శనం




**మదనపల్లె,మేజర్ న్యూస్ :** మదనపల్లి మండలం దళిత మహిళ రామాపురం వెంకటమ్మ కుటుంబానికి అన్యాయం చేయడానికే మున్సిపల్ నూతన భవన నిర్మాణానికి శ్రీకారం చుట్టారని మాలమహానాడు జాతీయ వర్కింగ్ ప్రెసిడెంట్ యమలా సుదర్శనం ఆరోపించారు. మంగళవారం తన కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేఖరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ దళిత కులానికి చెందిన కొండామర్రి దళిత వాడలో నివాసం వుండే రామాపురం వెంకటమ్మ భర్త లేట్ నరసింహులు పట్టాదారు పాసుబుక్ కలిగి వున్నారని,కొంత కాలంగా మామిడి చెట్లు నాటి అంతర్ పంటలు సాగుచేస్తున్నారని వివరించారు. ఇటీవల రెవెన్యూ సిబ్బంది సదరు భూమిని మునిసిపల్ కార్యాలయ భవన నిర్మాణం కోసం సబ్ డివిజన్ చేసి సర్వే నెంబర్లు -235/3 బదులుగా 253/5 విస్తీర్ణం ఎ.1-53 సెంట్లుగా, 235/7 విస్తీర్ణం ఎ. 0-27 సెంట్లుగా మార్పుచేశారని ఆరోపించారు. నేషనల్ హై ప్రక్కనే ఒక ఏడు ఎకరాలు,ఐదు ఎకరాలు డి.కెటి ఒకచోట భూమి వున్నా వాటిని వదిలి వేసి నిరుపేద మాల కులానికి చెందిన వెంకటమ్మ భూమిని స్వాధీనం చేసు కోవాలని ప్రయత్నం చేస్తున్నారని విమర్శలు గుప్పించారు. వెంకటమ్మకు న్యాయం చేయాలని కోరుతూ ఎస్సీ కమీషన్ చైర్మ నుకు విన్నవించడం జరిగిందని గుర్తు చేశారు. ఆ సమయంలో ఈ భూమిల్ని ఇతర అవసరాలకు వాడరాదని తెలిపారన్నారు. పేదల భూములుజోలికివస్తేవ్యతిరేకిస్తానన్నారు. వెంకటమ్మ భూమిలోమామిడిచెట్లుసాగు చెయడం జరిగిందని, కావున దానికి మినహా యింపు ఇవ్వాలన్నారు. 8 సంవత్సరాలు సాగుచేసిన భూమిని ఎలాంటి అన్యాక్రాంతం చేయరాదని సూచించారు. ప్రభుత్వ అవసరాల కోసం ఇలా చేయడం సముచితం కాదన్నారు. అగ్రకులాలకి చెందిన వారి భూములు వదిలి వేసి నిరుపేదల భూములపై పడటం సరి కాదని ఇకనైనా రెవెన్యూ, మున్సిపల్ అధికారులు, మున్సిపల్ కౌన్సిల్ తమ చర్యలను నిలిపివేయాలని కోరారు. లేని యెడల చట్టపరమైన చర్యలకు సంభదిత అధికారులపై కోర్టును ఆశ్రయిస్తామని వెల్లడించారు. ఈ సమావేశంలో మాలమహానాడు జిల్లా ఉపాధ్యక్షులు గుండా మనోహర్,రాయలసీమ ప్రధానకార్యదర్శియమలా చంద్రయ్య,జిల్లా అధికార ప్రతినిది మల్లెల మోహన్,అప్పయ్య,బిసి నాయకులు రమేష్,కొప్పుల వెంకటరమణలు పాల్గొన్నారు.

## రక్త దానం చేసిన కానిస్టేబుల్



**ప్రొద్దుటూరు, మేజర్‌న్యూస్:** స్థానిక సాయిశ్రీ హాస్పిటల్ నందు చికిత్స పొందుతున్న వి.లక్ష్మీదేవి అనే వృద్ధురాలికి తొడ వేముక విరగడం వలన ఆపరేషన్ కొరకు ఏబి పాజిటివ్ రక్తం అత్య అవసరం కాగా వారు మే ఐ హెల్ప్ యు ఫౌండేషన్ ఫౌండర్ మోరే లక్ష్మణ్ రావుని సంప్రదించగా వారు వెంటనే స్పందించి మేఐ హెల్ప్ యు ఫౌండేషన్ సభ్యుడు పోలీస్ కానిస్టేబుల్ తలారిభాస్కర్‌చేతసురక్షబ్లడ్‌బ్యాంక్‌లోరక్తదానంచేయించారు. ఈ కార్యక్రమంలో ఫౌండేషన్ ఫౌండర్ మోరే లక్ష్మణ్ రావు, టౌన్ ప్రెసిడెంట్ సుబహాన్, ఫౌండేషన్ సభ్యులు రమణ, సుబ్బారాయుడు, ప్రభాకర్, శివ పాల్గొన్నారు.

# అభివృద్ధి, సంక్షేమం రెండు కళ్లుగా జగనన్న పాలన

### – వైకాపా యువజన విభాగం అధ్యక్షుడు కె.రవిశంకర్ గౌడ్

**వేంపల్లె మేజర్‌న్యూస్:** అభివృద్ధి, సంక్షేమం రెండు కళ్లుగా రాష్ట్రంలో జగనన్న పాలన సాగుతోందని వేంపల్లె మండలం వైకాపా యువజన విభాగం అధ్యక్షుడు కె.రవిశంకర్ గౌడ్ అన్నారు. మంగళవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ గత ఎన్నికల ముందు మేనిఫెస్టోలో చెప్పిన ప్రతి హామీని సిఎం జగన్ అమలు చేశారన్నారు. ముఖ్యంగా అమ్మఒడి, విద్యా-వసతిదీవెన, నాడు-నేడు పథకాలు పేదల జీవితాల్లో వెలుగులు నింపాయన్నారు. సిఎం జగన్ చేపట్టిన సంస్కరణలతోబీసీ,ఎస్సీ,ఎస్టీ, మైనార్టీ పిల్లలే అత్యధికంగా లబ్ది పొందారని తెలిపారు. అలాగేమహిళల సంక్షేమం, ఆర్థిక సాధికారత కోసం డ్వాక్రారుణాలు, సున్నావడ్డీ, ఆసరా, చేయూత, చేదోడు తదితర సంక్షేమ పథకాలు ఎంతో దోహద పడ్డాయని చెప్పారు. అలాగే విద్య- వైద్య రంగంలో అనేక మార్పులు తీసుకొచ్చి పెద్దవాడికి అండగా నిలిచాయన్నారు. దేశంలో ఎక్కడా లేనివిధంగా ఎలాంటి అవినీతికి తావివ్వకుండా నేరుగా ప్రజలవద్దకే ప్రభుత్వ పాలన అందేలా సచివా లయ, వాలంటీర్ల వ్యవస్థ తీసుకొచ్చా రన్నారు. వైఎస్ఆర్ పెన్షన్ పథకం కింద రూ.3 వేలు ప్రతి నెలా ఒకటోతేదీన ఇంటి వద్దకే తెచ్చివ్వడం సుపరి పాలనకు నిదర్శనమన్నారు. ఒకవైపుఅభివృద్ధి,మరోవైపు సంక్షేమానికి కృషి చేస్తున్న ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి తిరిగి ముఖ్యమంత్రి కావాలని, రాష్ట్ర ప్రగతి వైకాపాతోనే సాధ్యమని తెలిపారు.



# సమ్మె కాలంలో ఒప్పుకున్నా డిమాండ్‌ల జీవోలు వెంటనే విడుదల చేయాలి



కార్మికుల సమస్యలను పరిశీలించాలని నిరసన

**జమ్మలమడుగు మేజర్ న్యూస్ :** మున్సిపల్ కార్మికుల 16 రోజులు సమ్మెలో భాగంగా చర్చల్లో ప్రభుత్వ పెద్దలు మంత్రులు ముఖ్య అధికారులు ఇచ్చిన హామీలు నెరవేర్చడంలో ప్రభుత్వం పూర్తిగా నిర్లక్ష్య వైఖరికి మంగళవారం పట్టణం లోని గాంధీ విగ్రహం వద్ద సీఐటీయూ మున్సిపల్ వర్కర్స్ యూనియన్ జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ విజయ్ కుమార్ నిరసన తెలియ జేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మున్సిపల్ కార్మికులకు ఇచ్చిన హామీలు వెంటనే జీవోలు రూపాన విడుదల చేయాలని డ్రైవర్లకు 24,500 రూపాయలు పారిశు ధ్య కార్మికులకు 21,000 క్లాప్ ఆటో డ్రైవర్లకు 18,500 ,అలాగే కోవిడ్ 19 కార్మికులను అప్కోస్ లో చేర్చడం ఇంజనీరింగ్ సెక్షన్‌లో వారికి జీవో ప్రకారం వేతనాలు ఇవ్వడం టెక్నికల్ నాన్ టెక్నికల్ స్కిల్డ్ సెమి స్కిల్డ్ ప్రకారం వేతనాల చెల్లించడం ఇటువంటి హామీలు ఇచ్చి సమ్మెలో చర్చల్లో భాగంగా సమ్మెను విరమింప చేయడం జరిగింది కానీ సమ్మె విరమించి దాదాపుగా నెల కావస్తున్న ప్రభుత్వ వైపు నుంచి ఎటువంటి జీవోలు విడుదల కాలేదు. ఇది కార్మికుల పట్ల ప్రభుత్వ నిర్లక్ష్య వైఖరి అని మేము చెప్పదలుచుకున్నాం. అని ఇలాగే జీవోలు విడుదల చేయకుండా కాల యాపన చేస్తే రాబోయే రోజుల్లో పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలు చేసేం దుకు సిద్ధమని సోమవారం లోగా జీవోలు విడుదల చేయకపోతే ఏ రోజైనా ఆపై ఏ రోజైనా సమ్మెలోకి వెళ్తామని అందుకు కార్మికులంతా సిద్ధం కావాలని ప్రభుత్వంపైమరోమారు మన న్యాయమైన డిమాండ్లు నెరవేర్చుకు నేం దుకు కార్మి కులంతా సిద్ధం కావాలని తెలియ జేశారు ఈ కార్యక్రమంలో సిపిఎం , పార్టీ పట్టణ కార్యదర్శి ఏసుదాసు ,సిఐటియు పట్టణ కార్యదర్శి దాసరి .విజయ్ మున్సిపల్ వర్కర్స్ యూనియన్ పట్టణ అధ్యక్ష,కార్యదర్శులునాగన్న,శేఖర్,ఏటి యునాయ కులుప్రసాద్‌రెడ్డి ,నరేంద్ర చెన్నయ్య, మైకేల్ పారిశు ధ్య కార్మికులు తదితరులు పాల్గొన్నారు

# ప్రపంచ ప్రఖ్యాత సూఫీ హజరత్ నిజాముద్దీన్ దర్గాలో పీర్ సయ్యద్ షా షబ్బీర్ అలం ఖాద్రి..




**కడప బ్యూరో మేజర్ న్యూస్ :** ప్రపంచ ప్రఖ్యాత సూపి దర్గా హజరత్ నిజాముద్దీ దర్గాను సందర్శించి మంగళవారం ప్రత్యేక ప్రార్థనలు చేసిన సిద్ధవటం పీఠాధి స్వరులు పీర్ సయ్యద్ షా షబ్బీర్ అలంకాద్రి , అనంతరం ఆయన ఢిల్లీలోని ఏఐసీసీ ఆఫీ సులో విజ యవాడ గుంటూరు కాంగ్రెస్ ఎంపీ అభ్యర్థిగా టికెట్ కోసం దరఖాస్తు చేశారు, ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆంధ్ర రాష్ట్రంలో వైసిపి, టిడిపి అన్ని పార్టీలన్నీ బిజెపి ప్రభుత్వం ప్రవేశపెట్టే ప్రతి బిల్లుకు మద్దతు తెలుపుతున్నారన్నారు, ఎందుకంటే తమ తప్పులు ఎక్కడ బయట పడతాయోనని ఆందోళన పడుతున్నారన్నారు, ఏపీ రాష్ట్రాన్ని కాపాడాలన్న, అభివృద్ధి చెందాలన్నా, కాంగ్రెస్ పార్టీ నుండి మొత్తం 25 ఎంపీ సీట్లు విజయం సాధించాలన్నారు,రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ విజయానికి నా వంతు సహాయం చేస్తానని సిద్ధవటం సాహెబ్ తెలిపారు,

# ప్రధానమంత్రి విశ్వకర్మ యోజన పథకం ద్వారా నైపుణ్య శిక్షణ

## - 2 లక్షల వరకు బ్యాంక్‌లోనూ పొందండి

**యర్రగుంట్ల మేజర్‌న్యూస్:** కేంద్ర ప్రభుత్వం సెప్టెంబర్‌లో ప్రధానమంత్రి చే ప్రారంభింపబడ్డ పిఎం విశ్వకర్మ యోజన ద్వారా 18 రకాల సంప్రదాయ వృత్తుల పై 5 రోజుల నుండి 15 రోజుల శిక్షణ తో పాటు (శిక్షణ సమయం లో రోజుకు 500 రూ బృతి ఇవ్వబడుతుంది), 15000 రూ విలువగల పనిముట్లు మరియు 2 లక్షల వరకు బ్యాంక్ లోనూ పొందే అవకాశం కలదు అని, యర్రగుంట్ల కామన్ సర్వీసు సెంటర్ ( సి ఎస్ సి ) స్టార్ వియల్‌ఈ. షరీఫ్ తెలిపారు. ఈ పథకం 18 రకాల సంప్రదాయ వృత్తుల అయిన క్షురకులు (మంగలి వారు/నాయీ బ్రాహ్మణులు), బట్టలు ఉతికేవారు(చాకలి వారు), బట్టలు కుట్టే వారు (టైలర్లు), రాళ్ళు కొట్టేవారు, బెల్దార్లు (మేస్త్రీలు), చర్మకారులు, చెప్పులు కుట్టేవారు, బుట్టలు, చాపలు తయారు చేసేవారు,శిల్ప కళాకా రులు,స్వర్ణ కళాకారులు, కమ్మరులు, వడ్రంగులు, కుమ్మరులు, బొమ్మలు తయారుచేసేవారు.. ఇలా చేతి వృత్తుల వారికి గ్రామీణ మరియు పట్టణ ప్రాంతాల వారికి ప్రయోజనం కలుగుతుంది అని తెలిపారు. ఆన్లైన్ ధరఖాస్తు కొరకు ఆధార్ కార్డు, రేషన్ కార్డు, బ్యాక్ పాస్ బుక్, ఆధార్ కార్డు కి లింకు అయిన మొబైలు తప్పనిసరిగా ఉండాలి. మరిన్ని వివరాలకు ముద్దనూరు రోడ్డులోని ఆంధ్ర ప్రగతి గ్రామీణ బ్యాంక్ దగ్గర కామన్ సర్వీసు సెంటర్ ( సిఎస్‌సి )ను సంప్రదించాలని కోరారు.




# దరఖాస్తు చేసుకోండి

**నందలూరు మేజర్‌న్యూస్:** ఆడపూరు వద్ద ఉన్న డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాలలో ఐదో తరగతి, ఇంటర్మీడియట్ (ఇంగ్లీష్) ప్రవేశానికి దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు ప్రిన్సిపల్ నాగమణి ఒక ప్రకటనలో తెలియజేశారు. ప్రవేశ పరీక్ష మార్చి పదవ తేదీన ఉంటుం దన్నారు. ఐదో తరగతి ప్రవేశానికి 4వ తరగతి చదువుతున్నవారు అర్హులని, అలాగే ఇంటర్మీడియట్ ప్రవేశానికి పదవ తరగతి చదువుతున్న వారు అర్హులని అన్నారు. ఉభయ వైఎస్ఆర్ జిల్లాకు చెందిన విద్యార్థులు దరఖాస్తు చేసుకోవచ్చున్నారు. ఈనెల 23వ తేదీలోపు దరఖాస్తులు ఆన్లైన్లో నమోదు చేయాలన్నారు. ఎలాంటి ఫీజులు చెల్లించాల్సిన అవసరం లేదన్నారు. మరిన్ని వివరాలకు 9704550128 నెంబర్ను సంప్రదించాలన్నారు.

# 14వ రోజుకు చేరిన అమృతనగర్ వాసుల ధర్నా




**ప్రొద్దుటూరు, మేజర్‌న్యూస్:** అమృతనగర్ లో మౌలిక వసతులు కల్పించాలని తహసిల్దార్ కార్యా ల యం వద్ద సిపిఎం ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ధర్నా సోమవారం 14వ రోజుకు చేరుకుంది. ఈ సందర్భంగా సిపిఎం కార్యదర్శి సత్యనారాయణ మాట్లాడుతూ పేదల కాలనీలో మౌలిక వసతులు ఏర్పాటు చేయడంలో నిర్లక్ష్యం తగదని తెలిపారు. 2008లో పేదలకు 2300 మందికి స్థలాలు ఇచ్చారని, కానీ ఆ రోజు నుంచి ఇప్పటి వరకు అధికారులు కానీ పాలకులు కానీ పేదల కాలనీలో మౌలిక వసతులు ఏర్పాటు చేయడంలో నిర్లక్ష్యంగా వ్యవహరించారని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వము ముఖ్యమంత్రి జగనన్న రాష్ట్రమంతా ఊర్లు నిర్మిస్తున్నానని చెప్పుకుంటున్న నాయకులు ఈ పేదల కాలనీలో మౌలిక వసతులు ఎందుకు ఏర్పాటు చేయలేకపోతున్నారని విమర్శించారు. దాదాపు 15 సంవత్సరాల నుంచి శాంతియుతంగా అధికారుల చుట్టూ తిరుగుతున్న పట్టించుకోవడం సొంత డబ్బులతో రెండు లక్షల ఖర్చు చేసి బైసిమట్టాలు కొన్ని ఇండ్లు స్లాబ్ లెవల్ వరకు వేసుకున్నామని మౌలిక వసతులు కల్పించక పోవడం దుర్మార్గమని అన్నారు ఇక ఓర్పు నశించి మాకు ఇచ్చిన స్థలాలలో మౌలిక వసతులు ఏర్పాటు చేసే వరకు పెద్ద ఎత్తున ఆందోళన చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో లతా, హసీనా, షాబిర్, బాబు, మధు, జోసెఫ్, రమణ, హుస్సేన్, భాష, పార్వతి, రాములమ్మ, లబ్ధిదారులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# అతిథి అధ్యాపకులుగా పని చేయడానికి దరఖాస్తు చేసుకోండి

## డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ శ్రీనివాసులు

**పులివెందుల రూరల్ మేజర్‌న్యూస్ :** పులివెందులలోని ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాలలోఅతిథిఅధ్యాపకులుగాపనిచేయడానికి దరఖాస్తులను ఆహ్వానిస్తు న్నట్లు కళాశాల ప్రిన్సిపల్ డా.బి.శ్రీనివాసులు తెలిపారు.ఈనెల 8వ తేది గురువారం ఉదయం 10గంటలకు కళాశాలలో మౌఖిక పరీక్షతో పాటు డెమో నిర్వహించి త్రిసభ్య కమిటీ ఎంపిక ద్వారా నియామకాలు జరుగుతాయన్నారు. కంప్యూటర్ అప్లికేషన్స్,కంప్యుటర్ సైన్స్ మరియు పొలిటికల్ సైన్స్ సబ్జెక్టులలో ఖాళీలుఉన్నాయన్నారు.ఈపోస్టులకుపీజీడిగ్రీలో55శాతం, నెట్, సెట్, పిహెచ్ .డి బోధన అనుభవం ఉన్నవారికి ప్రాధాన్యత ఇవ్వడం జరుగుతుందన్నారు.

# అభివృద్ధిపై మాట్లాడే టిడిపి నాయకులు వారి హయాంలో జరిగిందేమిటో తెలపాలి

## - ఎంపిపి శేఖర్ యాదవ్



**ప్రొద్దుటూరు, మేజర్ న్యూస్:** అభివృద్ధి పై మాట్లాడే టిడిపి నాయకులు వారి హయాంలో జరిగిందే మిటో తెలపాలని ఎంపిపి శేఖర్ యాదవ్ తెలి పారు. మంగళవారం స్థానిక మున్సిపల్ కార్యాల యంలోని ఛైర్మన్ ఛాంబర్ లో విలేఖరుల సమావేశంలో మాట్లాడుతూ టిడిపికి ప్రజలు చాలా సార్లు అధికారం ఇచ్చారని, 14 సంవత్సరముల టిడిపి పాలనలో ప్రొద్దుటూరు కు చేసిందేమిటో తెలిపాలన్నారు. 2014లో చంద్రబాబు ఇచ్చిన 600 హామీ లలో ఒకటైనా నెరవేర్చారా అని ప్రశ్నించారు. గతంలో టిడిపి హయాంలో అరాచ కాలు వుండే వని, కానీ తమ వైసీపీ హయాంలో శాంతియుత వాతావరణం, కౌన్సిలర్లు, వైస్ ఛైర్మన్, తాను ప్రతిరోజూ ప్రజలను కలిసి వారి సమస్యలను స్వీకరిస్తామని వివరించారు. ఎమ్మెల్యే రాచమల్లు హయాంలో అభివృద్ధి, సంక్షేమం జరిగిందని తెలిపారు. ఈ 5 సంవత్సరాలలో అరాచకాలు జరి గితే మాజీ కౌన్సిలర్ సీతారామిరెడ్డి ప్రజా పోరాటం చేయడం కానీ, స్థానికులు ఎవరైనా స్వచ్ఛందంగా వచ్చి ఆయన దృష్టికి తీసుకువచ్చారా తెలపాల న్నారు. టిడిపి నాయకులకు ఓట్ల సమయంలోనే ప్రజలు గుర్తు వస్తారా అని ప్రశ్నించారు. టిడిపి నాయకులకు ప్రొద్దుటూరులో జరుగుతున్న అభివృద్ధి కనిపించకపోవడం హాస్యాస్పదమని స్థానిక వసంతపేటలో టిడిపి కార్యాలయం ఏర్పాటు చేసిన సందర్భంలో టిడిపి పొలిట్ బ్యూరో సభ్యులు శ్రీనివాసులరెడ్డి ఎంపి అవినాష్ రెడ్డి కనిపీయడం లేదనడం హాస్యాస్పదంగా వుంద న్నారు. ముందుగా ఆయనే జిల్లాలోనే లేకుండా బయటి ప్రాంతాల్లో తిరుగుతూ ఎంపిని విమర్శిం చడం తగదని, ప్రతి రోజు ఉదయం 5 గంటలకే అవినాష్ ఇంటి వద్ద ప్రజలకు అందుబాటులో వుంటారని, ఎంపి అవినాష్ ను జిల్లా ప్రజలు కొని యాడుతున్నారని విమర్శించారు. టిడిపి తరపున గెలిచిన రాజ్యసభ సభ్యులు రమేష్ నాయుడు ఒక్క రోజైనకడపజిల్లాలోపర్యటించారా అని ప్రశ్నిం చారు. జిల్లా ప్రజలు, రాష్ట్ర ప్రజలు ఏకపక్షంగా వైసీపీ నే గెలిపిస్తారని స్పష్టం చేశారు. ప్రజలు నిజా నిజాలు గుర్తిస్తారని స్పష్టం చేశారు. అనంతరం 28వ వార్డు కౌన్సిలర్ భూమిరెడ్డి వంశీధర్ రెడ్డి మాట్లాడుతూ సీతారామిరెడ్డి కి వారి స్వగ్రామం మాలెపాడుకు వెళ్లె దారిలో జరిగే బ్రిడ్జ్ నిర్మాణం, మార్కెట్ పనులు, మున్సిపల్ పార్కు అభివృద్ధి కనిపీయలేదా అని ప్రశ్నించారు. ప్రజా సమస్యలపై బాక్సులుఏర్పాటుచేస్తేసీతారామిరెడ్డి పైనే ఫిర్యా దులు వస్తాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ గరిశపాటి లక్ష్మిదేవి పాల్గొన్నారు.

# గుర్తుతెలియని వాహనం ఢీకొని భాస్కర్ మృతి


రోడ్డు ప్రమాదంలో మృతి చెందిన మాజీ సర్పంచ్ భాస్కర్

**జమ్మలమడుగు మేజర్ న్యూస్ :** జమ్మలమడుగు పట్టణం నుంచి ప్రొద్దుటూరు వెళ్లే రహదారిలో బైపాస్ రోడ్డు వద్ద మంగళవారం ఉదయం తెల్లవారు జాము 05:30 గంటల సమయంలో గుర్తు తెలియని వాహనం ఢీకొని సంఘటనా స్థలంలోనే వ్యక్తి మృతి చెందాడు. పోలీసులు తెలిపిన వివరాలమేరకు జమ్మల మడుగు టౌన్ ముద్దనూరు రోడ్డులో గల నీళ్ల ట్యాంకు వద్ద మసీదు ఎదురుగా నివాసం ఉన్న గండికోట గ్రామ మాజీ సర్పంచ్ పోతనబోయిన భాస్కర్ (40), అతను తన మోటార్ సైకిల్ లో జమ్మలమడుగు నుంచి ప్రొద్దుటూరుకు పోతూ ఉండగా గుర్తు తెలియని వాహనము ఢీకొట్టడంతో తీవ్రంగా గాయాల పాలయ్యాడు ఈ ప్రమాదంలో భాస్కర్ కు, రెండు కాళ్లకు బలమైన గాయాలై విరిగాయి. తొడ వద్ద బలమైన గాయము, ముక్కులో నుంచి రక్తం కారు తుండటంతో అక్కడికక్కడే చనిపోయాడు. విషయం తెలుసుకున్న భాస్కర్ తండ్రి, బంధువులు సంఘటన స్థలానికి చేరుకున్నారు.భాస్కర్ మృతదేహాన్ని జమ్మలమడుగు ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. భాస్కర్ తండ్రి, బంధువులు ఇచ్చిన ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని తెలిపారు.




## విద్యార్థునీ విద్యార్థులకు అవగాహన సదస్సు

**రైల్వే కోడూరు మేజర్‌న్యూస్:** రైల్వే కోడూరు పట్టణంలో స్థానిక విజయ కన్వెన్షన్ హాల్ నందు కోడూరు లోని ప్రైవేటు పాఠశాలల ఆధ్వర్యంలో పదవ తరగతి విద్యార్థులకు అవగాహన సదస్సు అత్యంత వైభవంగా నిర్వహించారు .ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా శ్రీమతి బాలలత ఐఏఎస్ హైదరాబాద్ వారు అన్నమయ్య జిల్లా విద్యాశాఖ అధికారి పురుషోత్తం స్థానిక ఎంఈఓ సుందర్ బాబు ప్రైవేటు పాఠశాల ఉపాధ్యక్షులు విక్టరీ నరసింహారెడ్డి, జిల్లా సెక్రెటరీ రాజశేఖర్ నియోజకవర్గ ప్రెసిడెంట్ కుమార్ చెంగల్ రాజు ప్రదీప్ మొదలగు 35 మంది కరస్పాండెంట్లు పాల్గొని ,దాదాపు 1500 మంది విద్యార్థునీ విద్యార్థులు ఈ అవగాహన సదస్సు కు హాజరయ్యారు. 10వ తరగతి తర్వాత విద్యార్థులు తమ యొక్క లక్ష్యాన్ని ఎలా ముందుకు సాగాలని , ఏ గ్రూపు తీసుకోవాలి పరీక్షలు ఎలా రాయాలి ఈ 40 రోజుల్లో ఎలా సంసిద్ధం కావాలి, అనేదానిమీద వక్తలు పిల్లలకు అవగాహన సదస్సును కల్పించారు. అలాగే డిగ్రీ తర్వాత సివిల్ సర్వీస్ కి వెళ్ళవలసిన వారికి ఇప్పటినుండి ఎలా ప్రిపేర్ కావాలి ఎంత సమయం కేటాయించాలి, ఏ బుక్కులు చదవాలి అనే దాని మీద శ్రీమతి బాలలత చక్కటి అవగా హన ను కల్పించారు. ఈ సదస్సు ద్వారా పిల్లలందరికీ కూడా వారి భవిష్యత్తు మీద చక్కటి అవగాహన కలిగించారు .చదువంటే కేవలం బీటెక్ కు ఎంబిబిఎస్‌ఐ కాదు సమాజానికి ఉపయోగపడే సివిల్ సర్వీసెస్ కావాలి సమాజానికి సేవ చేయాలి అనే దాని మీద మంచి అవగాహన కల్పించారు. మన మేదస్సు వేరే దేశాలకు వెళ్ళిపోకూడదు ఇక్కడే ఉండి మనం మన జీవితంలో కొంతమందికైనా సేవ చేయాలని వివరించారు. బాలలత మేడం గారి బాలలత మేడం జీవిత చరిత్ర పిల్లలకు ఒక పాఠం పిల్లలకు అన్ని అవయములు ఉండి అన్ని వస్తువులు ఉండి కూడా ఈ రోజుల్లో కొంత మంది పిల్లలు సక్రంగా చదవటం లేదు. ఆ రోజుల్లోనే ఒక ఆడ బిడ్డయి ఉండి రెండు కాళ్ళ పని చేయకపోయినా ఏ స్కూల్లో చదవకపోయినా నా జీవితంలో సమాజానికి ఏదో ఒక చేయాలి అందరూ నామీద జాలి చూపడం కాదు అందరూ నా గురించి మాట్లాడుకునేలాగా నేను ఎదగాలని ఉద్దేశం తోటి పట్టుబట్టి భారతదేశంలో అత్యున్నతమైనటువంటి ఐఏఎస్ ర్యాంక్ ని రెండుసార్లు సాధించి ఉద్యోగాన్ని కూడా తృణప్రాయంగా వదిలేసి నేను ఉద్యోగం చేస్తే నేను మాత్రమే బాగుపడతాను, నేను కోచింగ్ ఇవ్వడం ద్వారా ఎంతో మంది ఐఏఎస్ ల తయారు చేయగలను అని హైదరాబాదులో ఒక కోచింగ్ అని స్థాపించి వందల మందిని కలెక్టర్లుగా ఎస్పీలుగా ఆర్డీవోలుగా తదితర రంగాలలో శిక్షణ ఇచ్చి విజేత లుగా నిలిపింది, సమావేశానంతరం అతిధులం దరినీ ఘనంగా సన్మానించి పంపడమైనది. అనంతరం పిల్లలందరికీ అసోసియేషన్ తరపున చక్కటి భోజనాలు అందరికీ అందించారు.

## రోడ్డు విస్తరణలో ఇళ్ళు కోల్పోయిన బాధితులకు ఇళ్ల స్థలాలు ఎప్పుడిస్తారు?

### సర్వ సభ్య సమావేశంలో అధికారులను ప్రశ్నించిన ఎంపీపీ చీర్ల సురేష్ యాదవ్





**చెన్నూరు మేజర్ న్యూస్:** జాతీయ రహదారి రోడ్డు విస్తరణలో భాగంగా ఇళ్ల కోల్పోయిన బాధితులకు ఇళ్ల స్థలాలు ఎప్పుడు ఇస్తారని ఎంపీపీ చీర్ల సురేష్ యాదవ్ రెవెన్యూ అధికారులను ప్రశ్నించారు. మంగళవారం స్థానిక మండల పరిషత్ కార్యాలయ సభా భవనంలో మండల సర్వసభ్య సమావేశం ఎంపీపీ చీర్ల సురేష్ అధ్యక్షతన నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంపీపీ మాట్లాడుతూ జాతీయ రహదారి విస్తరణలో ఇల్లు కోల్పోయిన బాధితులకు ఇంటి స్థలాలు మంజూరు చేయాలని అధికారులకు విన్నవించామని ఇప్పటికే పలు సార్లు అధికారులు వచ్చి స్థలాలు ఇవ్వాలని చెప్పిన ఇంతవరకు బాధితులకు స్థలాలు కేటాయించలేదని ఇప్పుడైనా రెవిన్యూ అధికారులు స్పందించి వెంటనే వారికి ఇంటి స్థలాలు ఇచ్చే విధంగా చర్యలు చేపట్టాలన్నారు. ఉపాధి హామీ పథకం ద్వారా కేసీ కాలువలో పూడిక తీత పనులు చేపడితే మండల వ్యాప్తంగా ఉన్న రైతులకు ఎంతోగానో ఉపయోగపడుతుందన్నారు. అంతే కాకుండా ప్రజలకు, రైతులకు ఉపయోగం కలిగేలా మరిన్ని పనులు చేపట్టేలా ఉపాధి హామీ అధికారులు చొరవ చూపాలన్నారు. అలాగే బయనపల్లెలో అసం పూర్తిగా ఉన్న అంగన్వాడి పాఠశాలలు పూర్తిచేసే విధంగా అధికారులు చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. కొండపేటలో ప్రభుత్వ ఇస్తున్న రేషన్ బియ్యం సక్రమంగా పంపిణీ చేయలేదని సక్రమంగా పంపిణి చేసేలా చర్యలు చెపట్టాలని ఆ శాఖ అధికారులకు సూచించారు. అలాగే కొండపేటలో ఉన్న ఆరోగ్య ఉప కేంద్రానికి కరెంటు లేక రోగులు ఇబ్బంది పడుతున్నారని పలు మార్లు సభ దృష్టికి తెచ్చిన ఫలితం లేదని సర్పంచ్ చంద్రశేఖర్ యాదవ్,ఎంపిటిసి నాగిరెడ్డి అధికారుల దృష్టికి తీసుకువచ్చారు. ఇప్పుడైనా సమస్యను పరిష్కరించాలని కోరారు. వైయస్సార్ కంటి వెలుగు వైద్య శిబిరాల ద్వారా అవ్వ తాతలకు 750 మందికి కంటి అద్దాలు అందించడం జరిగిందని ఇంకా కొంతమందికి అందించాల్సి ఉందని త్వరలోనే అవి కూడా పూర్తి చేయడం జరుగుతుందని వైద్యాధికారులు తెలిపారు. అంతేకాకుండా నులిపురుగుల మందులు కూడా త్వరలో పంపిణీ చేస్తామన్నారు. చెన్నూరు రెండవ వార్డులో కరెంటు స్తంభాలు నాటారే గాని వాటికి విద్యుత్ తీగలు కనెక్షన్ ఇంత వరకు ఇవ్వలేదని మైనార్టీ ఎంపిటిసిలు తీసుకు వచ్చారు. వెంటనే ఆ పనులు అన్ని చేపట్టి పూర్తి చేయాలనీ ట్రాన్స్కో అధికారులకు సూచించారు. అలాగే కనపర్తిలో చేపడుతున్న జగనన్న గృహ నిర్మాణాలు వేగవంతం చేయాలని ఇంకా ఏమైనా మిగిలిపోయి ఉంటే వాటిని త్వరగతిన పూర్తి చేసి లబ్ధిదారులకు అప్పగించాలన్నారు. వేసవి కాలం మొదలైందని మండల వ్యాప్తంగా గ్రామాలలో ఎక్కడ కూడా త్రాగునీటి కొరత ఉండకూడదని అందరూ మండల అధికారులు స్థానిక ప్రజాప్రతినిధులతో సమన్వయం చేసుకొని సమిష్టిక కృషి చేసి ఎక్కడ ఏ సమస్య లేకుండా చూడాలన్నారు. ఈ సమావేశంలో రాష్ట్ర అటవీ శాఖ డైరెక్టర్ రామన శ్రీలక్ష్మి ,మండల ఉపాధ్యక్షుడు ఆర్ఎస్ఆర్ (చిన్న),సొసైటీ అధ్యక్షులు అల్లి శ్రీరామమూర్తి,ఎంపీడీవో సుబ్రహ్మణ్య శర్మ,డిప్యూటీ తహసీల్దార్ వెంకట రమణ,అన్ని శాఖల మండల స్థాయి అధికారులు,పంచాయతీ కార్యదర్శులు,వీఆర్వోలు తదితరులు పాల్గొన్నారు.

## నంద్యాల వరదరాజుల రెడ్డి ఆశీస్సులతో వంగల నారాయణరెడ్డి ఆధ్వర్యంలో తిరుమలకు పాదయాత్ర



**ప్రొద్దుటూరు అర్బన్ మేజర్‌న్యూస్ :** స్థానిక పట్టణము నందు మాజీ ఎమ్మెల్యే నంద్యాల వరదరాజులరెడ్డి ఆశీస్సులతో స్థానిక టిడిపి నాయకులు వంగల నారాయణరెడ్డి ఆధ్వర్యంలో సుమారు 400 మంది ప్రొద్దుటూరు నుండి తిరుమలకు పాదయాత్రను చేపట్టిన సందర్భంగా మాజీ ఎమ్మెల్యే నంద్యాల వరదరాజుల రెడ్డి మంగళవారం ఉదయం జెండా ఊపి ప్రారంభించారు. ఈ సందర్భంగా నంద్యాల వరదరాజుల రెడ్డి మాట్లాడుతూ గత మూడు సంవత్సరాలుగా వెంకటేశ్వర స్వామిని దర్శించుకునేందుకు వంగల నారాయణరెడ్డి ఆధ్వర్యంలో స్థానిక టీటీడీ కల్యాణ మండపం నుండి తిరుమల కు పాదయాత్ర చేపడుతున్న తెలిపారు. వారు చేసే పాదయాత్ర సజావుగా సాగేలా వెంకటేశ్వర స్వామిని వేడుకుంటున్నట్లు తెలిపారు నిత్యం దారి పొడవునా గోవిందా.. గోవిందా.. నామస్మరణతో భగవంతుడిపై ధ్యాస నియమ నిష్ఠలతో పాదయాత్ర చేస్తూ వెంకటేశ్వరస్వామి సన్నిధి చేరుకుని శ్రీవారి దర్శనం చేసుకోవాలని ఆకాంక్షించారు. ప్రతి సంవత్సరం ప్రొద్దుటూరునుండితిరుమలకు చేపట్టిన పాదయాత్ర విజయవంతం చేపడుతున్న వంగల నారాయణరెడ్డికి పలువురు అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీలు, మాజీ జెడ్పిటిసి మహేశ్వర్ రెడ్డి,మాజీ కౌన్సిలర్లు ఘంటసాల వెంకటేశ్వర్లు, రసూల్ గౌస్, రామయ్య గౌడ్, మాజీ సర్పంచ్ సాంబశివుడు, టిడిపి నాయకులు, కార్య కర్తలు, అభిమానులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## రభి పంట నమోదుకు సంబంధించిన సూపర్ చెక్ రికార్డులను తనిఖీ చేసిన వ్యవసాయ అధికారి



**ముద్దనూరు మేజర్ న్యూస్ :** మండలంలోని కొలవలి ,ఉప్పలూరు ఆర్బికేలను తనిఖీ చేసినట్లు మండల వ్యవసాయ అధికారి వెంకట క్రిష్ణారెడ్డి తెలిపారు. ఆర్బికే లో డిజిటల్ కియోస్క్ మిషన్ ల పనితీరు గురించి పరిశీలించి,వాటిని ప్రతి రోజు అప్డేట్ చేసి ఉంచాలని ,అలాగే నానో యూరియా గురించి రైతులకు తెలిపి వాటిని రైతులకు రాయితీ ద్వారా విక్రయించాలని కోరారు. తదుపరి కొలవలి ఆర్బికే పరిధిలో రభిలో పంట నమోదు చేసిన వాటిలో కొన్ని రికార్డులను ఉన్నతాధికారులు సూపర్ చెక్ చేయమని ఇచ్చిన వాటిని సర్వే నెంబర్లు వారీగా పరిశీలించి పంట నమోదుసక్రమంగాచేసారాలేదా ,అని పరిశీలించామని, ,పంట వేయకుండా ఎక్కడైనా చేసి ఉంటే అటువంటి రికార్డులని తనిఖీ చేసి జాబితా నుండి తీసివేస్తామని, క్షేత్ర స్థాయిలో పంట నమోదు పారదర్శకంగా, నిష్పక్షిపాతముగా,సిబ్బంది చేయాలని ,గ్రామంలో 28 మంది రైతులకు సంబంధించిన పంట నమోదు రికార్డులను సూపర్ చెక్ చేసామని , రైతు ఈకేవైసి చేయించుకోవాలని రైతులకు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆర్బికేసిబ్బంది వెంకట రమణ, గ్రామ రైతులు,గ్రామ నౌకర్,పాల్గొన్నారు.

## దళితురాలిపై పశువైద్యుడు దాడి



**ప్రొద్దుటూరు, అర్బన్ మేజర్ న్యూస్:** స్థానిక పట్టణానికి చెందిన దళిత మహిళ రాజేశ్వరి తన పెంపుడు కుక్కకు అనారోగ్యం రావడంతో శ్రీనివాస్ నగర్ కు వెళ్లే దారిలో ఉన్న తెల్లాకుల మనోహర్ అనే పశు వైద్యుడు వద్దకు చికిత్స మంగళవారం తీసుకెళ్లింది. అక్కడ వైద్య పరీక్షల అనంతరం అతనికి సంబంధించిన శివ శంకర్ మందుల షాపులో మందులు కొనాలని చెప్పి, అధిక ధరలకు మందులు రాయించారని, ధరలు ఎక్కువగా ఉండడంతో తనకు మందులు వద్దని వెనక్కి ఇవ్వడంతో తనపై దాడి చేసి, కత్తి చూపించి బెదిరించాడని, కులాన్ని ఉద్దేశించి బూతులు తిట్టి, దాడి చేయబోయాడని బాధితురాలు రాజేశ్వరి స్థానిక డిఎస్పి కి ఫిర్యాదు చేసింది. ఈ మేరకు దళిత సంఘాల నాయకులు ఆమెకు మద్దతు ప్రకటించారు. పశువైద్యుడుపై చర్యలు తీసుకోకపోతే ధర్నాలు చేపడతామని దళిత సంఘాల నాయకులు హెచ్చరించారు. ఈ సమావేశంలో ఎమ్మార్పీఎస్ అధికార ప్రతినిధి అమ్మలదిన్నె సుధాకర్, వైసిపి అధికార ప్రతినిధి పగిడాల దస్తగిరి తదితరులు పాల్గొన్నారు.

## వెలుగు సంస్థకు రూ.10 వేలు విరాళం

### – దాతను సన్మానించిన ఉదయ మోహన్ రెడ్డి

**మదనపల్లె,మేజర్‌న్యూస్ :** పట్టణంలోని అమ్మచెరువు మిట్ట వద్ద గల వెలుగు సంస్థకు యుఎస్ఏలో విధులు నిర్వహిస్తున్న సంతోష్ గోపాల్ రూ.10 వేలు విరాళంగా అందజేశారు. మంగళవారం సంతోష్ గోపాల్, జమున బాయి వెలుగు సంస్థకు విచ్చేయగా సెక్రటరీ ఎం.ఉదయ్ మోహన్ రెడ్డి,కన్వీనర్ భాగ్యలక్ష్మి సాదరంగా స్వాగతం పలికారు. వృద్ధాశ్రమంను సందర్శించి వృద్ధులను ప్రేమతో పలకరించి వారి యోగ క్షేమాలను అడిగి తెలుసుకున్నారు. తర్వాత ప్రత్యేక పాఠశాల తరగతులను వారి యొక్క విద్యా బోధనలను గురించి తెలుసుకున్నారు. పిల్లలు తయారు చేస్తున్న అగర్బత్తీలను చూసి ప్రశంసించారు. ఇక్కడ పని చేస్తున్న సిబ్బంది ఎంతో కష్టమైన ఇష్టంగా చేస్తున్నారని కితాబునిచ్చారు. అనంతరం సెక్రటరీ ఉదయ్ మోహన్ రెడ్డి మాట్లాడుతూ సంతోష్ యుఎస్ఏలో నివసిస్తున్నప్పటికీ వెలుగు సంస్థకు ఎన్నో సహాయ సహకారాలు అందిస్తున్నారన్నారు. ఇందులో భాగంగా దాత సంతోష్ గోపాల్ ను శాలువాతో సత్కరించిమొమెంటోనుఅందజేశారు. ఈకార్యక్రమంలోనారాయణ శెట్టి, వెలుగుప్రిన్సిపాల్ పి.లీనా కుమారి,సిబ్బంది,పిల్లలు,వృద్ధులు పాల్గొన్నారు.



# విద్యుత్ వినియోగదారులకు నాణ్యమైన విద్యుత్ సేవలను అందించాలి

### విద్యుత్ శాఖ టెక్నికల్ డైరెక్టర్ ఎన్.వి.సుబ్బరాజు



**అన్నమయ్య బ్యూరో,మేజర్ న్యూస్ :** గ్రామీణ , పట్టణ ప్రాంతాలలో ఉన్న విద్యుత్ వినియోగదారులకు నాణ్యమైన విద్యుత్ విద్యుత్ సేవలను అందించాలని విద్యుత్ శాఖ టెక్నికల్ డైరెక్టర్ ఎన్.వి.సుబ్బరాజు పేర్కొన్నారు.మంగళవారం ఆయన రాయచోటి పట్టణంలోని విద్యుత్ శాఖ డివిజనల్ కార్యాలయంలో జరిగిన సమావేశంలో మాట్లాడుతూ పట్టణ గ్రామీణ ప్రాంత వినియోగదారులకు విద్యుత్ ఇబ్బందులు లేకుండా చూడాలన్నారు.అలాగే రైతులకు 9 గంటలు నాణ్యమైన విద్యుత్ సరఫరాను అందించాలని సూచించారు.వినియోగదారుల నుండి ఫిర్యాదులు వచ్చిన వెంటనే స్పందించి వారి సమస్యలను పరిష్కరించాలన్నారు.రైతులకు మెరుగైన విద్యుత్ సేవలు అందించడంతో పాటు 11 కె.వి లైన్లు ఓవర్ లోడ్ లేకుండా చూసుకోవాలన్నారు.అలాగే 33 కెవి లైన్లు మెయిన్టెనెన్స్ చేసుకుంటూ విద్యుత్ సరఫరా లో ఎటువంటి అంతరాయం లేకుండా ఎప్పటికప్పుడు చూసుకోవాలన్నారు.అలాగే విద్యుత్ బిల్లుల బకాయిలను నిర్లక్ష్యం చేయకుండా వసూలు చేయాలని,రైతులకు సంబంధించిన ట్రాన్స్ఫార్మర్లు కాలిపోతే సకాలంలో స్పందించి పునరుద్ధరించాలని ఆయన సూచించారు.అనంతరం రాయచోటి విద్యుత్ సబ్ డివిజన్ పరిధిలోని సంబేపల్లి మండలం దేవపట్ల 33/11 కేవి విద్యుత్ సబ్ స్టేషన్ ను తనిఖీ చేసి,మండలంలోని వినియోగదారులకు నాణ్యమైన విద్యుత్తును ఇవ్వాలని రైతులకు వ్యవసాయానికి 9 గంటల విద్యుత్ సరఫరా చేయాలని,రైతులకు మెరుగైన సేవలు అందించాలని ఆదేశించారు.ఈ కార్యక్రమంలో డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్లు చంద్రశేఖర్ రెడ్డి చాంద్ భాషా,విజయకుమార్ రెడ్డి,రామచంద్రారెడ్డి, అకౌంట్ ఆఫీసర్ పాపయ్య,కమర్షియల్ ఏఈ నరేంద్రనాథ్ రెడ్డి,అన్ని మండలాల ఏఈలు,జేఈలు తదితరులు పాల్గొన్నారు.



# అమీర్ బాబును సన్మానించిన నాగూర్ దర్గా పీఠాధిపతి..



**కడప బ్యూరో మేజర్ న్యూస్** : ప్రముఖ ప్రసిద్ధి కాంచిన నాగూర్ దర్గా నందు కహేల్ సాహెబ్ నివాసంలో అల్పాహారం ఇందులో పాల్గొన్న కడప నియోజకవర్గం టిడిపి మాజీ ఇంచార్జ్ బిఎస్ అమీర్ బాబు, అనంతరం దర్గా పీఠాధిపతుల చేతుల మీదగా అమీర్ బాబుకు సన్మానం చేశారు, నాగూర్ దర్గా విశేషాల గురించి చర్చించారు, ఈ కార్యక్రమంలో న్యాయవాది కాజముద్దీన్, సిఎస్ నాసిర్ అలీ, తాజుద్దీన్ తదితరులు పాల్గొన్నారు.

# కోటిరెడ్డి కళాశాల ఆధ్వర్యంలో అక్షరాస్యతపై అవగాహన




**చెన్నూరు మేజర్న్యూస్:** కోటిరెడ్డి ప్రభుత్వ మహిళా కళాశాల ఎన్ఎస్ఎస్ యూనిట్ వన్ ఆధ్వర్యంలో రామనపల్లెలో నిర్వహిస్తున్న 7 రోజుల స్పెషల్ క్యాంపులో భాగంగా మంగళవారం ఆరవరోజు అక్షరాస్యత పై అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగిందని కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ వి.సలీం భాష తెలిపారు.ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ డాక్టర్ జి.విజయలక్ష్మి దేవి వాలంటీర్లతో కలిసి గ్రామములో అక్షరాస్యతపై అవగాహన ర్యాలీని నిర్వహి ంచి ప్రతి ఇంటికి వెళ్లి గ్రామీణులతో సంభాషించి ప్రతి ఇంట్లో అక్షరాస్యత కలిగిన కుటుంబ సభ్యులు యొక్క వివరాలను సేకరించారు. నిరక్షరాస్యులుగా ఉన్న ప్రజలకు అక్షరాస్యత యొక్క ప్రయోజ నాలను తెలియజేసి ప్రతి ఒక్కరూ విద్యావ ంతులు కావాలని తమ పిల్లలను తప్పకుండా పాఠశాలకు పంపించాలని గ్రామంలోని ప్రతి ఒక్కరు విద్యావంతులైనట్లయితే తమ గ్రామాభివృద్ధికి తోడ్పడిన వారవుతారని ప్రజలతో చెప్పారు. ప్రతి కుటుంబంలో అక్షరాస్యత పెరిగినట్లయితే ఆర్థిక పరిస్థితి మెరుగు పడుతుందని ఆరోగ్యం పట్ల కూడా ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటారని విద్యావంతులైన యువతీ యువకులు వివాహము కూడా నిర్ణీత వయసు తర్వాత చేసుకుంటారని విద్యావంతులైన ప్రజలు సంతాన విషయంలో కూడా కుటుంబ నియంత్రణ విధానాలను పాటించడానికి అవకాశం ఉంటుందని ఫలితంగా దేశములో జనాభా కూడా నియంత్రించబడుతుందని పరిమిత కుటుంబము చిన్న కుటుంబము చింతల్ లేని కుటుంబంగా ఆనందంగా జీవించగలు గుతారని ఎన్ఎస్ ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్, అర్థశాస్త్ర అధ్యాపకురాలైన డాక్టర్ జి. విజయలక్ష్మి దేవి తెలియజేశారు. గ్రామంలో నిర్వహించిన అక్షరాస్యత సర్వే ద్వారా గ్రామ పెద్దలు,సచివాలయ అధికారులు గ్రామీణ ప్రజలు అందించిన సమాచారాన్ని బట్టి రామ నపల్లె గ్రామంలో దాదాపు 3500 మంది జనాభా ఉన్నట్లు అందులో 60 శాతం మంది ప్రజలు అక్షరాస్యులుగా ఉన్నట్లు అందులో స్త్రీ పురుషులు ఇద్దరూ కూడా దాదాపు సమానంగా ఉన్నట్లు తెలిసిందన్నారు.గ్రామ జనాభాలో 2527 మంది జనాభా ఓటు హక్కు కలిగి ఉన్నట్లు తెలిసిందన్నారు.ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ వి. సలీం భాషా,ఎన్ ఎస్ ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ వాలంటీర్లను అభినందించారు.తమ కళాశాల జాతీయ సేవా సమితి యూనిట్ వన్ స్పెషల్ క్యాంపులో భాగంగా రామన పల్లెలో అందిస్తున్న సేవలను కొనియాడారు.

# పెద్ద దర్గాను దర్శించుకున్న సినిమా హీరో రామ్ జక్కల



**కడప మేజర్ న్యూస్ :** కడప నగరంలోని పెద్ద దర్గాలో ఈ ఏపీ04 రామాపురం చిత్రం సుపరిచితురులైన హీరో కడప నటుడు రామ్ జక్కల కడప పెద్ద దర్గాను దర్శించుకుని స్వామి ఆశీస్సులు పొందడం జరిగింది. అనంతరం ఆయన మీడియాతో మాట్లాడుతూ తన మొదటి సినిమాతో హీరోగా పరిచయం అయినా మొదటి సినిమా ను విజయవంతం చేశాం న్నారు.అలాగేతానుత్వరలోనేతీయబోయేరెండవచిత్రంకూడా విజ యవం తం కావాలని ప్రార్ధనలు చేసినారు. తను తీసే రెండో చిత్రం యువత రాన్ని ఆకట్టుకునే కథ తో మళ్లీ మన ముందుకు రాబోతున్నట్లు చెప్పారు

# రాష్ట్ర స్థాయి వాలీబాల్ పోటీల్లో రాణించాలి

### వాలీబాల్ క్రీడాకారులకు ఆర్థిక సహాయం - రాజంపేట నియోజకవర్గం జనసేన నాయకుడు అతికారి కృష్ణ



**సిద్దవటం మేజర్ న్యూస్ :** రాష్ట్ర స్థాయి పోటీల్లో రాణించాలని క్రీడాకారులను ప్రోత్సహించేందుకు రూ. 20 వేల రూపాయలు ఆర్థిక సహాయం అందజేసినట్లు రాజంపేట నియోజకవర్గం జనసేన నాయకుడు అతికారి కృష్ణ తెలిపారు. మండల కేంద్రమైన సిద్దవటంలో మంగళవారం ఇటీవల జరిగిన ఆడుదాం ఆంధ్ర వాలీబాల్ పోటీలలో జిల్లా స్థాయిలో ప్రథమ బహుమతి సాధించిన క్రీడాకారులను ఆయన అభినందిం చారు. జిల్లా స్థాయిలో ప్రథమ బహుమతి సాధించడంతో పాటుగా రాష్ట్ర స్థాయి పోటీలకు ఎంపికవడం సంతోషకరంగా ఉందన్నారు. రాష్ట్ర స్థాయిపోటీలకు ఎంపికైన సిద్దవటం వాలీబాల్ టీమ్ సభ్యులు వెంకటేష్, ఆవుల రాజా, శీను, దావూద్ ఇబ్రహీం, హైదర్, గోవర్దన్ అనే క్రీడాకారులను ప్రోత్సహించేందుకు తన వంతుగా రూ. 20 వేలు రూపాయలు ప్రోత్సాహకంగా ఆర్థిక సహాయం అందించామన్నారు. రాష్ట్ర స్థాయి పోటీల్లో గెలుపొంది సిద్దవటం మండలానికిమంచిపేరుతేవాలనిఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో సిద్దవటం మండలం జనసేన అధ్యక్షుడుకొట్టేవెంకటరాజేష్, బీగాల సుబ్రహ్మ ణ్యం, పసుపులేటి కళ్యాణ్ తదితరులు పాల్గొన్నారు.